Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 120
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
గురువారం 26, అక్టోబర్-2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## సిఎం ఆశీర్వాద సభ ఏర్పాట్ల పరిశీలన



2లో..



## కాంగ్రెస్ వల్లే దేశం, తెలంగాణ
# వెనకబాటు

- 11సార్లు అవకాశం ఇచ్చినా కాంగ్రెస్ బేకార్
- మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ నమ్మబలికే యత్నాలు
- మీడియా సమావేశంలో తీవ్ర విమర్శలు చేసిన కెటిఆర్

హైదరాబాద్,అక్టోబర్25 : కాంగ్రెస్ బేకార్ పార్టీ అని, వాళ్లు ఫెయిల్ కావడంతో పాటు తెలంగాణ ను, దేశాన్ని వెనక్కి తీసుకెళ్లారని మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇదివరకే 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. అయితే తెలంగాణలో ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశాం, కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎందుకు లేదో కాంగ్రెస్ అగ్రనేతలు చెప్పాలంటూ నిలదీశారు. మంత్రి కేటీఆర్ బుధవారం జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. దేశ ప్రజలు ఎన్నోసార్లు కాంగ్రెస్ కు ఛాన్స్ ఇచ్చారని, మరో అవకాశం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలోనూ ఇదే సీన్ రిపీట్ అయింది. రాహుల్ గాంధీ ముందుగా మల్లికార్జున ఖర్గేను పార్టీ అధ్యక్షుడిగా గుర్తించాలన్నారు. 2014, 2018

మిగతా 3లో..

## మారుతున్న రాజకీయ
# సమీకరణాలు



- బిజెపి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నా
- కెసిఆర్ నియంతృత్వ పాలనను అంతమొందించడమే లక్ష్యం
- ఏనాడు స్వార్థ రాజకీయాల కోసం ఆరాటపడలేదు
- ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నిర్ణయం తీసుకున్నా
- కాంగ్రెస్ చేరిన తరువాత ఆదరించాలని కోరుతున్నా : రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్25 : కెసిఆర్ కుటుంబ దుర్మార్గపు పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలనే నా ఆశయం మరో ఐదు వారాల్లో నెరవేరుతుందని భావిస్తున్నానని మునుగోడు మాజీశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నట్టు స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఏడాదిన్నర క్రితం తెలంగాణలో అధికార బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బిజెపి, ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కొంత డీలా పడిందన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలు అధికార బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను భావిస్తున్నానని తెలిపారు. అందుకే నేను కూడా తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నానన్నారు. .తెలంగాణలో అవినీతి అరాచక నియంతృత్వ కుటుంబ పాలనకు చరమగీతం పాడే శక్తి భారతీయ జనతా పార్టీకే ఉందని భావించి 15 నెలల క్రితం నేను మునుగోడు ఎమ్మెల్యే పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన విషయం అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. గత ఏడాది అక్టోబర్ నెలాఖరున మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిషా, బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా ఆశీస్సులతో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి అధికార బీఆర్ఎస్‌ను ఓడించినంత పని చేశానన్నారు. ఒక రాజకీయ యుద్ధం మాదిరిగా జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 100 మంది ఎమ్మెల్యేలు మరో వంద మంది ఇతర సీనియర్ నేతలను ప్రచారంలోకి దింపి వందల కోట్లు ఖర్చు చేసి, భారీ స్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పటికీ స్వల్ప తేడాతో నెగ్గి, నైతికంగా ఓడిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో నా విజయం కోసం ప్రయత్నించిన బిజెపి నేతలు కార్యకర్తలు శ్రేయోభిలాషులందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అవినీతిలో మునిగిన కేసీఆర్ సర్కారుపై కేంద్రం చర్యలు తీసుకుంటుందన్న తెలంగాణ ప్రజల కోరిక నెరవేరకపోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతూ వచ్చాయని తెలిపారు. అధికార బి.ఆర్.ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదగలేక పోవడంతో ఆ స్థానంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. సకల జనుల పోరాటంతో సాకారమైన ప్రత్యేక తెలంగాణ పదేళ్ల కెసిఆర్ సర్కారు అరాచక పాలనతో గాడి తప్పిందని ఆరోపించారు. అధికార మార్పును కోరుకుంటున్న తెలంగాణ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే బిజెపికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా నాకు నియంతృత్వ కేసీఆర్ సర్కారుపై యుద్ధం చేసే అవకాశం కల్పించిన బిజెపికి ధన్యవాదాలు తెలిపారు. కెసిఆర్ సర్కారుపై యుద్ధం చేయాలని ప్రోత్సహించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచనల మేరకు పార్టీ మారాలని నేను తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి పెద్దలు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానని చెప్పారు. నాడు కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరినా, నేడు బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి మారుతున్నా లక్ష్యం మాత్రం ఒకటేనని కేసిఆర్ కుటుంబ అవినీతి, అరాచక, అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయడమే లక్ష్యమన్నారు. నేను ఏనాడూ పదవుల కోసం ఆరాటపడలేదని, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే తపన పడ్డానని పేర్కొన్నారు.

మిగతా 3లో..

## పిచ్చి తుగ్లక్ డిజైన్‌తో ప్రాజెక్ట్ నిర్మించారు

- కాళేశ్వరం ప్రాజెక్ట్? భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది
- ఫాంహౌస్‌కు నీళ్లు తీసుకెళ్లడంలో మాత్రమే కేసీఆర్ విజయం సాధించారు
- వ్యయం లక్ష 30 వేల కోట్లకు పెంచి దోచుకున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్25 : కాళేశ్వరం ప్రాజెక్ట్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని.. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉన్న భూములకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రమే విజయం సాధించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మండి పడ్డారు. నవంబర్ 1న బీజేపీ మిగిలిన సీట్ల విషయంలో చర్చ జరుగుతుందని తెలిపారు. రూ.లక్ష కోట్లకు పైగా నిధులు పెట్టి నిర్మించిన

మిగతా 3లో..

## ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ దే గెలుపు

- బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో అధికార వ్యతిరేకత
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే




న్యూఢిల్లీ,అక్టోబర్25 : వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో అధికార వ్యతిరేకత ఉందని ఆయన పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ లలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు తమ పనిని సక్రమంగా చేస్తున్నాయి.. అక్కడి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదని ఖర్గే తెలిపారు. అయితే, నవంబర్ 7న మిజోరం, నవంబర్ 7, 17న ఛత్తీస్‌గఢ్, నవంబర్ 17న మధ్యప్రదేశ్, 25న రాజస్థాన్, 30న తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక, ఈ ఐదు రాష్ట్రాలకు సంబంధించి డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. అయితే, ఐదు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్

మిగతా 3లో..

## ప్రచారంలో పదనిసలు
### బిఆర్ఎస్ వెడ్స్ బిజెపి..వినూత్నంగా పెళ్లి కార్డు

హైదరాబాద్,అక్టోబర్25 : ఎన్నికల ముందు చ ఇత్రవిచాత్రాలు మామూలే. ఎదుటి వారిని ఆత్మరక్షణలో పడేయం సర్వసాధారణం. తాజాగా అలాంటిదే ఒకటి ఇప్పుడు అందరినీ ఆకర్శిస్తున్నది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు తప్పేలా లేదు. ఏ చిన్నపాటి అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుని నేతలు ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ-బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటే అనే విషయాన్ని జనాల్లోకి తీసుకెళ్లడానికి కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో బీజేపీ- బీఆర్ఎస్‌ల లగ్గం పిలుపు పేరుతో కాంగ్రెస్ పార్టీ పెండ్లి

మిగతా 3లో..




## అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

## పిసిసి చీఫ్ రేవంత్‌తో వ్యక్తిగత విభేదాలు లేవు

- రాజకీయ విభేదాలు సర్వసాధారణమే
- బిఆర్ఎస్,బిజెపి రెండూ ఒక్కటే
- కెసిఆర్ నియంతృత్వాన్ని దెబ్బతీసేది కాంగ్రెస్ మాత్రమే
- మీడియా సమావేశంలో రాజగోపాల్ రెడ్డి

## ఐటికారిడార్‌లో జంకుతున్న ప్రతిపక్షాలు
### అభ్యర్థులను ప్రకటించేందుకు సతమతం..!

హైదరాబాద్,అక్టోబర్25 : అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకువెళుతుంటే? ప్రతిపక్ష పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న ఆశావహుల్లో అయోమయం నెలకొంది. తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే? ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న వారిని కాదని? కొత్త వారికి టికెట్లు ఖరారు చేస్తుండడంతో ఆశావహులు కంగుతింటున్నారు. ఐటీ కారిడార్‌లో అత్యంత కీలకమైన అసెంబ్లీ నియోజకవర్గాలుగా పేరున్న శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్‌లలో ఇప్పటికీ పోటీ చేసే అభ్యర్థులు ఎవరో ఆయా పార్టీలు ప్రకటించలేదు. కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికే మొదటి లిస్టును ప్రకటించినా? అందులో ఈ రెండు నియోజకవర్గాల నుంచి అభ్యర్థులను ప్రకటించకపోవడం ఆశావహులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీలో ఉంటూ ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆశతో ఎదురు చూస్తున్న వారు నిరాశతో ఉన్నారు. దీనికి కారణం? ఇటీవల కాలంలో ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ఏకంగా టికెట్లు కేటాయిస్తుండడమే. మల్కాజిగిరి ఎమెల్యేకు కాంగ్రెస్ పార్టీలో ఒకేసారి రెండు టికెట్లను కేటాయించడాన్ని స్థానిక నాయకులు ఊహించుకొని ఆందోళనకు గురవుతున్న పరిస్థితి ఈ రెండు నియోజకవర్గాల్లో నెలకొంది. మరోవైపు ఒక్కో నియోజకవర్గంలో 3 నుంచి 5 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిని కాదని కొత్తగా నాయకులు పార్టీలోకి వచ్చే అవకాశాలు ఉండడంతో టికెట్ దక్కుతుందో లేదోనన్న భయం వారిని వెంటాడుతోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఐటీ కారిడార్‌లో అత్యంత కీలకమైనవే కాకుండా అత్యధిక ఓటర్లు ఉన్న నియోజక వర్గాలుగా గుర్తింపు పొందాయి. మెజారిటీ ఓటర్లు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సెటిల్ అయిన వారు ఉండగా, ఇందులో ఐటీ ఉద్యోగులు, ఉత్తర భారత దేశానికి చెందిన వారు



మిగతా 3లో..

## ప్రజానాడి




## నిర్మాణంలో లోపాలు లేవు

- ఎక్కడో చిన్న పొరపాటు
- ఏడో బ్లాక్‌లో సమస్య వల్ల సెంటర్ పియర్ కుంగింది
- ఇసుక వల్ల సమస్య వచ్చిందని భావిస్తున్నాం
- నవంబరు చివరలో సమగ్ర పరిశీలన
- నీటి పారుదల శాఖ జనరల్ ఈఎన్‌సీ మురళీధరన్
- మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం పరిశీలన

హైదరాబాద్,అక్టోబర్25 : మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో లోపాలు లేవని నీటి పారుదల శాఖ జనరల్ ఈఎన్‌సీ మురళీధరన్ అన్నారు. కానీ ఎక్కడో చిన్న పొరపాటు అయితే జరిగిందని అనుమానించారు. ఏడో బ్లాక్‌లో సమస్య వల్ల సెంటర్ పియర్ కుంగిందని అన్నారు. ఇసుక వల్ల సమస్య వచ్చిందని అనుకుంటున్నామని అనుమానం వ్యక్తం చేశారు. క్వాలిటీ ఆఫ్ సాండ్, క్వాలిటీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అనుమతులు ఉన్నాయన్నారు. కాపర్ డ్యామ్‌కు వరద తగ్గాక నవంబరు చివరలో సమగ్ర పరిశీలన జరుపుతామని ఈఎన్‌సీ మురళీధరన్ తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట పిల్లర్ కుంగుబాటులో ఎలాంటి కుట్రకోణం లేదన్న రాష్ట్ర నీటిపారుదలశాఖ ఈఎన్సీ మురళీధర్.. ఫౌండేషన్ కింద ఇసుక కదలిక వల్లే సమస్య వచ్చి ఉండవచ్చని



మిగతా 3లో..

## కెసిఆర్ మళ్లీ గెలిస్తే జాబ్ క్యాలెండర్

- కాళేశ్వరంతో పచ్చబడ్డ కరీంనగర్ జిల్లా
- పెద్దపల్లి నుంచి బిఆర్ఎస్‌లోకి వలసలు
- కండువాకప్పి ఆహ్వానించిన కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్25 : కేసీఆర్‌ను మూడోసారి గెలిపిస్తే తాము కచ్చితంగా జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమంటున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కొంతమంది పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ మాట్లాడుతూ... కేసీఆర్ ఇచ్చే ఇరవై నాలుగు గంటల విద్యుత్ కావాలా? రేవంత్ రెడ్డి చెప్పిన మూడు గంటల విద్యుత్ కావాలా? అని ప్రశ్నించారు.

మిగతా 3లో..

## ఓటు ఎక్కడ వేయాలో తెలుసుకునేందుకు హెల్ప్‌లైన్

### ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసిన ఎన్నికల అధికారులు

కరీంనగర్, అక్టోబర్25 : త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఓటు వేయాల్సిన పోలింగ్ కేంద్రం వివరాలు తెలుసుకునేం దుకు ఓటరు సహాయ మిత్రను వినియోగించుకోవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉన్న ఈ యాప్‌తోపాటు ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా కూడా తెలుసుకునే అవకాశమున్నది. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందే ఓటర్లు తాము ఓటు వేయాల్సిన బూత్ ఎక్కడుందో సమగ్రంగా తెల్సుకోవాలి. ఈసారి కుటుంబాల వారీగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో గతంలో మాదిరి కాకుండా, కుటుంబంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఓటర్ల పీసీలు మారనున్న దృష్ట్యా, ముందుగానే వివరాలు తెలుసుకోవడం మూలం గా ఇబ్బందులు తప్పనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు. అలాగే, నవంబర్ 10 వరకు నామినేషన్ల పర్వం ముగియనుండగా, ఆ మరుసటి రోజు నుంచి ఓటర్లకు పోలింగ్ స్లిప్పు లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడిస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం అటు అభ్యర్థులు, ఇటు ఎన్నికల సంఘం కూడా పో లింగ్ స్లిప్పులు సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో, తమ ఓటు ఎక్కడుందో తెల్సుకునేందుకు ఓటర్లు నానా అగచాట్లు పడాల్సి వచ్చింది. దీంతో, కొంతమంది ఓట్లు వేయకుండానే వెనుక్కు తిరిగిపోగా, మరికొంత మంది అలాగే, వేచి చూస్తుండడంతో పోలింగ్ సమయం ముగిసిన అనంతరం కూడా అనేకచోట్ల ఓట్లు వేశారు. వీటిని దృష్టిలో పెట్టుకున్న ఎన్నికల సంఘం ఈసారి నిర్ధిష్ట సమయంలోనే వందశాతం పోలింగ్ పూర్తి చేసేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానే ప్రతి ఓటరుకు పక్కాగా పోలింగ్ స్లిప్పు అందేలా ముందస్తుగానే చర్యలు చేపట్టింది.

## 40 ఏండ్లలోపు మహిళలకే రొమ్ము క్యాన్సర్



హైదరాబాద్,అక్టోబర్25 : దేశంలోని 40 ఏండ్లలోపు మహిళలు 25శాతం రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు అపోలో హెల్త్ స్క్రీనింగ్ డేటా ఆధారంగా వెల్లడించింది. గ్లోబల్ మార్గదర్శకాల ప్రకారం 2018 నుంచి 2023 వరకు ఐదేండ్ల పాటు పరిశోధించిన వివరాలు వెల్లడించింది. గత ఐదేండ్లలో సుమారు లక్షా 50వేల మంది 40ఏండ్లలోపు మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించగా 25శాతం మంది రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నట్లు రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకొని అపోలో హాస్పిటల్ వెల్లడించింది. అపోలో ప్రివెంటివ్ హెల్త్ సీఈవో డాక్టర్ సత్యశ్రీరామ్ మాట్లాడుతూ 40 ఏండ్లు పైబడిన మహిళలకు రెగ్యులర్‌గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహించాలని గ్లోబల్ మార్గదర్శకాలు సూచిస్తున్నట్లు తెలిపారు. అపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్-రొమ్ము క్యాన్సర్ నిపుణురాలు, ఆంకోప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ మంజులరావు మాట్లాడుతూ పశ్చిమ దేశాలతో పోలిస్తే మనదేశంలో రొమ్ము క్యాన్సర్ మరణాలు పెరిగాయని పేర్కొన్నారు. ముందస్తుగా గుర్తిస్తే వ్యాధిని నివారించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

## నిజామాబాద్‌లో 302 రైస్ కుక్కర్లు సీజ్

### ఇప్పటి వరకు రూ. 300కోట్లకుపైగా సొత్తును తనిఖీల్లో స్వాధీనం

నిజామాబాద్,అక్టోబర్25 : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా అడ్డుకట్ట వేయడానికి విస్తృత తనిఖీలు చేస్తూ ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న నగదు, బంగారు, వెండిని సీజ్ చేస్తు న్నారు. ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రైస్ కుక్కర్లను తరలిస్తున్న వాహనాన్ని ఎన్నికల అధికారులు పట్టుకున్నారు. అందులో ఉన్న 302 రైస్ కుక్కర్లను సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చిన అనంతరం రూ.300కోట్లకుపైగా సొత్తును తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు రూ.307.02కోట్లు విలువైన నగదు, మద్యం, ఆభరణాలను పట్టుకున్నారు. అక్టోబర్ 9 నుంచి రూ.105.58కోట్లను స్వాధీనం చేసుకున్నారు. రూ.13.58కోట్ల విలువైన మద్యం, రూ.15.23కోట్ల విలువైన మత్తు పదార్థాలు, రూ.145.67 కోట్ల విలువైన ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఓటర్లను ప్రభావితం చేసేందుకు సిద్ధం చేసిన రూ.26.93కోట్ల విలువైన ఇతర కానుకలను సైతం స్వాధీనం చేసుకున్నారు.

## తెలంగాణ సంప్రదాయానికి ప్రతిబింబం అలయ్ బలయ్



హైదరాబాద్,అక్టోబర్25 : రాజకీయ నేతలను ఏకతాటిపైకి తీసుకొచ్చే పండుగ అలయ్ బలయ్. ప్రతి ఏటా దసరా మరుసటి రోజు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్‌న్ని నిర్వహిస్తూ వస్తున్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగు తున్న ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే. కేశవరావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మీనాక్షీ లేఖి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు జానారెడ్డి, కంభంపాటి హరిబాబు, రాధా కృష్ణన్, వీ.హనుమంతరావు, ప్రముఖులు పాల్గొననున్నారు. వారందరిని దత్తాత్రేయ షాలువాతో సన్మానించారు.

## సిఎం ఆశీర్వాద సభ ఏర్పాట్ల పరిశీలన

నల్లగొండ,అక్టోబర్25 : జిల్లాలోని మునుగోడులో నేడు జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సబ ఏర్పాట్లను పకలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వ రావుతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్, బందోబస్త్ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండొద్దన్నారు. మునుగోడులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పరిస్థితిని సమీక్షించారు. అలాగే పలు వాహనాల తనిఖీలను పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని, తనిఖీలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

## మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

### జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా : మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట,అక్టోబర్25 : సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకుడు ఇస్రార్ అహ్మద్ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ.. మంత్రి జగదీష్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాను గత 10 సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేస్తున్న జగదీష్ రెడ్డి విజయానికి కిశోర్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు సయ్యద్ సలీం, అజీజ్, చల్లా లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో చారిత్రక తీర్పు ఇవ్వాలి : తుమ్మల



ఖమ్మం, అక్టోబర్25 : తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం 54వ డివిజన్‌లో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేసిన ర్యాలీలో ఖమ్మం ప్రజానీకం పోటెత్తారని అన్నారు. ఖమ్మం ప్రజానీకం రాజ కీయ చైతన్యం కలవారని, ఖమ్మంలో నెలకొన్న అరాచక రాజకీయాన్ని తరిమి కొట్టడంలో మీరంతా కథం తొక్కాలని పిలుపిచ్చారు. ఎన్టీ రామారావు తనకు రాజకీయ జన్మ ఇస్తే.. అధికారంలో ఉన్నపుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డానని చెప్పారు. ప్రజలంతా ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో చారిత్రక తీర్పు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

# కాంగ్రెస్ గూటికి పాత నేతలు

- సొంతగూటికి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి!



హైదరాబాద్,అక్టోబర్25 : తెలంగాణలో రోజురోజుకూ రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. మొన్నటి రాష్ట్రంలో బిఆర్ ఎస్ తరువాత బిజెపికే ఎక్కువగా క్రేజ్ ఉండటంతో చాలామంది నేతలు ఆ పార్టీలో చేరాయి. అయితే ఆ పార్టీ అధ్యక్షుడి మార్చడం ఆ తరు వాత పరిణామాల కారణంగా బిజెపి ఊపు తగ్గిపోయింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ మాత్రం మెల్లిమెల్లి పుంజుకొని ఇప్పుడు బిఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయం అనే స్థాయిలో నిలిచింది. దీంతో అప్పుడు బిజెపిలో చేరిన వారు సైతం మళ్లీ కాంగ్రెస్‌లోకి వెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడినల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ కేడర్, లీడర్లతో బలంగా ఉండటంతో నేతలు అటువైపు పరుగులు పెడుతున్నారు. గులాబీ పార్టీ నుండి నకిరేకల్ మాజీఎమ్మెల్యే వేముల వీరేశం.. కోదాడ నుండి మాజీఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావులతో పాటు ముఖ్యులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే మునుగోడు మాజీశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా స్వంత గూటికి చేరేందుకు సిద్దమయ్యారు. కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ గా.. మునుగోడు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయ న బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన రాజగోపాల్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అప్పటి నుం డి బీజేపీ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ జెండా ఎగురడం.. తెలం గాణలోనూ కాంగ్రెస్ పుంజుకుంది. ఇదిలా ఉంటే బీజేపీ అభ్యర్థుల తొలిజాబితాలో ఆయన పేరు లేకుండానే రావడంతో ఖంగుతిన్నాడు. ఈపరిస్థితులు అన్నింటిని బేరిజు వేసుకున్న రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమయ్యారు. దీనికి తోడు మునుగోడు ఆయన కేడర్ అంతా ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ లో చేరాలని ఒత్తిడి చేస్తున్నారు. అందరి అభిప్రా యాలు తీసుకున్న కోమటిరెడ్డి స్వంత గూటికి చేరేందుకు సిద్దమయ్యారు. ఇప్పటికే కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ టచ్ లోకి వెళ్లినట్లు చెపుతున్నారు. బుధవారమే కాంగ్రెస్ కండువా కప్పుకుంటారని అనుకున్నప్పటికి నాలుగైదు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేరుగా ఢిల్లీలో రాహుల్ సమక్షంలో హస్తం గూటికి చేరేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆయన అనుచరులకు పార్టీ మార్పుపై సమాచారం ఇచ్చినట్లు చెపుతున్నారు. ఇదిలా ఉంటే కేడర్ అంతా కాంగ్రెస్ లోకి వెళ్లేందుకు సిద్ధం కావడంతో వారి ఒత్తిడితో వెళుతున్నట్లు కూడా చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ లో చేరి మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి బరిలో దిగనున్నారు. రాజగోపాల్ రెడ్డి చేరితే తెలంగాణలోనే ఊపు వస్తుందనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా వెంటనే చేర్చుకు నేందుకు సిద్దమైనట్లు చెపుతున్నారు. ఇదిలా ఉంటే పార్టీ చేరికపా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ నూ గద్దె దించేందుకు ఏపార్టీ నుండైనా పోటీచేసేందుకు సిద్ధం అని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటు న్నారు.. అందుకు అనుగుణంగా నాభవిష్యత్ కార్యాచరణ ఉంటుందని అన్నారు. మరో ఐదు వారాల్లో తెలంగాణ ప్రజలకు మంచిరోజులు వస్తాయని స్పష్టం చేశారు. ఈప్రకటనతో కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమేనని చెప్పవచ్చు. ఏది ఏమైనా రాజగోపాల్ రెడ్డి చేరికతో తెలంగాణలో కాంగ్రెస్ కు మరింత బలం చేకూరనుందని చెప్పవచ్చు.

## బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న వలసలు

### ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో భారీగా చేరికలు



జనగామ,అక్టోబర్25 : బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వడ్డెర సంఘం, కాంగ్రెస్ కు చెందిన పలువురు నాయకులు బుధవారం పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రూపాని ఐలయ్య, రూపాని రాజు, ఇంద్రయ్య, జయబాబూ, లింగన్న, ప్రేమ్ సాగర్, సంపత్, నాగరాజు, వెంకన్న, నరేష్, ఉప్పలయ్య, చైతన్య, నరేష్ తదితరులు ఉన్నారు. వీరంతా ఎంపీపీ ఉపాధ్యక్షుడు వీరస్వామి, రైతు కోర్డినేటర్ పొడిశెట్టి వెంకన్న, ఉపసర్పంచ్ వెలికట్ట సోమన్న, ఈరెంటి సాయి, వెలికట్ట మధు తదితరుల అధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం పెద్ద మంగ్యా తండాకి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బుధవారం పాలకుర్తిలో బీఆర్ఎస్‌లో చేరారు. వాళ్లకి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే తొర్రూరు మండలం చీకటాయ పాలెం గ్రామానికి చెందిన సాధు చంద్రయ్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్ లు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం లక్ష్మణ్ తండా, ఎంసీ తండాలకు చెందిన పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పాలకుర్తిలో జరిగిన ఓ కార్యక్రమంలో వాళ్లకి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో భాస్కర్, లింగ్యా, రెడ్యా, సునీత, విజయ, కవిత, సునీత, సోమ్లా, నాజి, లక్ష్మి, జ్యోతి, సరిత, హెమ్లా ఉన్నారు.

## మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం క్షుణ్ణంగా పరిశీలన

హైదరాబాద్,అక్టోబర్25 : మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణ నాణ్యతపై కేంద్ర బృందం విచారణ నిర్వహించింది. క్షేత్ర స్థాయిలో పనుల పరిశీలన కోసం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు రంగంలోకి దిగారు. గత రెండు రోజులుగా రాష్ట్రంలో కేంద్ర అధికారుల బృందం పర్యటిస్తోంది. మేడిగడ్డలో కుంగిన పిల్లర్స్‌ను నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారులు పరిశీలించారు. మరికాసేపట్లో హైదరాబాద్ జల సౌధాలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులతో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధికారులు కీలక సమావేశం నిర్వహించనున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో భేటీ జరగనుంది. జలసౌధలో రాష్ట్ర ఇరిగేషన్ అధికారులతో భేటీ కానున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు, కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులతో చర్చ నిర్వహించనున్నారు. సాంకేతిక వివరాలను కేంద్ర బృందం అడిగి తెలుసుకోనుంది. భేటీ తరువాత కేంద్రానికి తమ నివేదికను కేంద్ర బృందం సమర్పించనుంది.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి : గంగుల

కరీంనగర్,అక్టోబర్25 : తెలంగాణ రాష్ట్రం రాకముందు అభివృద్ధి శూన్యమని, కరెంటు, నీళ్లు లేక రైతులు ఆగమయ్యారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం ఆనవాయితీ ప్రకారం మంత్రి బొమ్మకల్ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కరెంటు ఎప్పుడు వస్తదని రైతుల ఎదురు చూసేవారు. కరువు కాటకాలతో రైతులంతా దుబాకియి కివలసలు వెళ్లారు. మానేరు డ్యాం తలాపున ఉన్నా తాగటానికి చుక్క నీరు ఉండకపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక అభివృద్ధిలో కరీంనగర్ దూసుకుపోతున్నదని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణను కాంగ్రెస్ చేతిలో పెడితే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.సమైక్య పాలనలో తెలంగాణ సంపదను ఆంధ్రులు దోచుకెళ్లారు. అభివృద్ధి చెందిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. కరీంనగర్‌లో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. రానున్న ఎన్నికల్లో ఢిల్లీ పార్టీలకు బుద్ధి చెప్పాలి. పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలన్నారు. ప్రజల మధ్యలో ఉన్న నాయకుడికి పట్టం కట్టాలి. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

## కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షం

- మేడిగడ్డ బ్యారేజీపై కావాలనే బురద జల్లుతున్నారు : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్లగొండ,అక్టోబర్25 : ప్రతీ అంశాన్ని రాజకీయం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ అంశంలో కూడా జరుగు తు న్నదని విమర్శించారు. ప్రకృతి వైపరీత్యాల సమస్యలపై అబాం డాలు సరికాదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. కేసీఆర్ విజయం కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. నల్లగొండ లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో మొదటి స్థా నంలో ఉందన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ రావాలని, మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు కేసీఆర్‌నే నమ్ముతారని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని నమ్మకం వ్యక్తంచేశారు. ప్రస్తుత పరిస్థితులల్లో తనపై కూడా కొన్ని అవాస్త వాలను ప్రచా రం చేస్తున్నారని, వాటిని నమ్మొద్దని సూచించారు. తాను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ విజయం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల కొంతమంది ఎమ్మెల్యేలు తనతో విడిపోవచ్చని, అయినా వారి విజయాన్నే కోరుకుం టు న్నాని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తనకు అభిమా నులు, మిత్రులు ఉన్నారని.. బీఆర్ఎస్?ని, కేసీఆర్?నే గెలిపించాలని వారందరికి విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. ఈ వయస్సులో తాను పార్టీలు మారాల్సిన అవసరం లేదని వెల్లడించారు. పార్టీ ఆదేశిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తాను కానీ, తన కుమారుడు కానీ పోటీ చేస్తామన్నారు. అంతే కానీ పార్టీ మారేదిలేదని తెలిపారు. అవసరమైతే ఈ పార్టీ నుంచే ఇప్పుడే పోటీచేసే వాడినని చెప్పారు. పక్క పార్టీలోకి వెళ్లి పోటీచేయాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేసీఆర్ మాత్రమే తెలంగాణకు శ్రీరామరక్ష. తెలంగాణ బాగుండాలంటే కేసీఆర్ ఘన విజయం సాధించాలన్నారు.

## రాజగోపాల్ రెడ్డి ఎలా మాట మార్చారు..?

### బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఫైర్



హైదరాబాద్,అక్టోబర్25 : రాజగోపాల్ రెడ్డి ఎలా మాట మార్చారు..? హుజూరాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఫైర్ అయ్యారు. రాజ గోపాల్ రెడ్డి రాజీనామా చేయాల్సింది కాద ని తెలిపారు. రాజకీయాల్లో రాజ గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులని అన్నారు. పార్టీ మారె ముందు అలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుండేది కాదని తెలిపారు. మొన్ననే బీఆరెస్ కు.. బీజేపీయే ప్రత్యామ్నాయమని చెప్పిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు ఎలా మాట మార్చారు? అని ప్రశ్నించారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా ఇంకా చదవలేదన్నారు. మరోవైపు మంత్రి కేటీఆర్ కు ఈటెల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్ లోనే కాదు గజ్వెల్ లో కూడా ఈటెల గెలవబోతున్నానని తెలిపారు. ఎవరి బలం ఎంత అనేది ఎన్నికల్లో తేలిపోతుందని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ డబ్బు సంచులను నమ్ముకుందన్నారు. హుజురాబాద్, గజ్వేల్ రెండు చోట్లా నేనే గెలుస్తానని తెలిపారు. తాటాకు చప్పుళ్లకు భయపడనని ఈటెల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రేపు గజ్వేల్ కు రానున్నారు. గజ్వేల్ బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఆయన మొదటిసారి నియోజకవర్గానికి రానున్నారు. దీంతో ఆయనకి భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒంటిమామిడి నుంచి గజ్వేల్ కోట మైసమ్మ ఆలయం వరకు బీజేపీ నిర్వహించే ర్యాలీలో ఈటెల రాజేందర్ పాల్గొననున్నారు. ముట్రాజ్ పల్లిలో జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. అయితే, ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలోకి గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ అసంతృప్త నాయకులు చేరనున్నారు. ఈటల ఆలోచనలకు తగ్గట్టుగానే బీజేపీ అధిష్టానం ఆయనను హుజూరాబాద్ తో పాటు గజ్వేల్ నుంచి కూడా ఎన్నికల్లో పోటీ చేసే విధంగా టికెట్ కేటాయించింది. ఇక, ఈ ఎన్నికల్లో కేసీఆర్ ని తాను ఓడించడం ఖాయమని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని పరిస్థితులను బాగానే అధ్యయనం చేశానని ఆయన తెలిపారు. కాగా, తెలంగాణలో హ్యాట్రిక్ విజయం సాధించాలని కేసీఆర్ ఈసారి ఎన్నికలలో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్ కూడా హుజూరాబాద్- గజ్వేల్ నుండి పోటీ చేస్తున్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్,అక్టోబర్25 : బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన వార్డు మెంబర్ ఆకుల యాదగిరి తండ్రి వెంకట్, బిల్డింగ్ పైనుంచి కింద పడిన వడ్ల వెంకట్‌ను పరామర్శించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీనిచ్చారు. అంతకుముందు హవేలీ ఘనపూర్ మండలం కుచన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుర్గారి ఎల్లవ్వ, ఇర్ల కిషన్, తలారి సంజీవులు, అరిక రాములు, దుర్గారి రమేష్, లింగాల అనిల్, సంపత్, చింతకింది మల్లేశం, శతెల్లి శ్రీనివాస్, తొగిట వెంకట్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ లావణ్యా రెడ్డి, ఖంఅూ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మెదక్ మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు మాణిక్య రెడ్డి, కొంపల్లి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్, గ్రామశాఖ అధ్యక్షుడు తొగిట మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 70 నుంచి 80 సీట్లు వస్తాయ్ : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్25 : ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్‌లో చాలా మంది చేరుతున్నారని, తన సోదరుడు రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిక విషయం తనతో మాట్లాడలేదని.. అధిష్టానంతో మాట్లాడారని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తన సోదరుడే కాదని.. చాలా మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని, కర్ణాటకలో హామీ ఇచ్చిన పథకాలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. సెకండ్ లిస్ట్ ఈరోజు పూర్తవుతుందని, రేపు విడుదల అవుతుందని చెప్పారు. 6 స్థానాల్లో మాత్రమే ఇబ్బందులు ఉన్నాయని, అక్కడ ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. సీఈఉ ఫైనల్ అయ్యేవరకు బయట మాట్లాడకూడదని, గతంలోనే కాళేశ్వరంపై విచారణ జరపాలని ప్రధానికి లేఖ రాసామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. వామపక్షాలకు నాలుగు సీట్లు అంటే తక్కువ కాదని, మిర్యాలగూడలో కూడా అడిగారని, అక్కడ ఓటు ఎంత వరకు ట్రాన్స్‌ఫర్ అవుతుందనేది చూడాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి 70 నుంచి 80 సీట్లు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పొత్తులపై బుధవారం సాయంత్రం క్లారిటీ వస్తుందన్నారు. రాహుల్ గాంధీ పేరు చెప్పే అర్హత కేటీఆర్‌కు లేదని, రాహుల్ గాంధీ కుటుంబానికి ఇల్లు కూడా లేదని, ఇప్పుడు మీ ఆస్తులెంత కేటీఆర్ అంటూ ప్రశ్నించారు. అధిష్టానం ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ చేస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రచారంలో పదనిసలు

(మొదటిపేజీ తరువాయి)

కార్డును విడుదల చేసింది. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోశ అంటూ కార్డులో పేర్కొంది. తాజాగా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటే అనే ప్రచారాన్ని మరింత వినూత్నంగా ముందుకు తీసుకువెళ్తోంది. 'ప్రేమలో బీఆర్ఎస్ – బీజేపీ' అంటూ వెడ్డింగ్ కార్డులను ముద్రించి పంచుతూ ఉంది. కార్డు లోపల లగ్గం వేడుక అని.. రాజకీయ బాగోతమేసే వారి ఇంట ఉంటుందని ప్రచురించారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో లగ్గం ఉంటుందని ఎద్దేవా చేస్తూ ప్రచురించారు. బీజేపీ, బీఆర్ఎస్ లగ్గం పిలుపు.. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోషతో.. ముహూర్తం 2023 సార్వత్రిక ఎన్నికల్లో.. బీఆర్ఎస్, బీజేపీల పెండ్లి, నక్షత్రం: కవితపై కరుణ నక్షత్రంలో, పిలిశెటోళ్లు.. మోదీ, కేసీఆర్, తెలంగాణ మంత్రులు' అని వెడ్డింగ్ కార్డులో ముద్రించారు. అంతేకాకుండా, ఈ వెడ్డింగ్ కార్డులను తెలంగాణ కాంగ్రెస్ ట్విటర్ అధికారిక ఎక్స్‌లో కూడా పోస్ట్ చేశారు. ముందు నుంచి బీఆర్ఎస్ – బీజేపీ రెండు పార్టీలు ఒకటే అని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే.

# ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ దే గెలుపు

(మొదటిపేజీ తరువాయి)

సన్నాహాలు చేస్తుంది. అన్ని రాష్ట్రాల్లో తాము గెలుస్తాం.. ప్రధానంగా ద్రవ్యోల్బణం, నిరుద్యోగం లాంటి అంశాలు అధికార బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. మధ్యప్రదేశ్‌లో శివరాజ్‌సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారు.. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కేంద్రంలోని బీజేపీ సర్కార్ పై కాంగ్రెస్ చీఫ్ ఆరోపణలు చేశారు. ఇక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్, బీజేపీలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి. అయితే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం అందుకు భిన్నంగా అధికార పార్టీ బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. ఇక, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ అగ్రనాయకులను ఎన్నికల ప్రచారంలోకి దించాయి.

# పిచ్చి తుగ్లక్ డిజైన్‌తో ప్రాజెక్ట్ నిర్మించారు

(మొదటిపేజీ తరువాయి)

కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్?రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రూ.30 వేల కోట్లతో అయిపోయే దానికి లక్ష 30 వేల కోట్లకు పెంచి దోచుకున్నారని ఆరోపించారు. పిచ్చి తుగ్లక్ డిజైన్‌తో నిర్మించారని ధ్వజమెత్తారు. అధికారుల నోళ్లు నొక్కి కేసీఆర్ ఇష్టానుసారంగా కట్టిన ప్రాజెక్ట్ అని విమర్శించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ భూములకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రమే విజయం సాధించారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేతకానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే.. దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యామ్‌కి సంబంధించిన అన్ని అంశాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కేసీఆర్ రాజీనామా చేయాలని అన్నారు. ప్రాజెక్ట్ విషయంలో న్యాయ విచారణకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులపై కేంద్రం అజమాయిషీ ఉండదని కిషన్?రెడ్డి స్పష్టం చేశారు. సూపర్ ఇంజనీర్‌గా మారి నాణ్యత ప్రమాణాలు పట్టించుకోకుండా కేసీఆర్ ఆదర బాదరగా ప్రాజెక్టును నిర్మించారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును టూరిజం హబ్‌గా చూపించుకోవడం కోసమే కేసీఆర్ ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్, ఆయన కుటుంబం ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. డ్యామ్ భద్రత కోసమే కమిటీ పర్యటన జరుగుతుందని తెలిపారు. డ్యామ్ సేఫ్టీ కమిటీ అడిగిన వివరాల్లో అరకొర సమాచారమే ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులో మళ్లీ నీళ్లు నింపగలమా అనే అనుమానాలు ఇంజినీరింగ్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని కిషన్?రెడ్డి తెలిపారు. కాళేశ్వరం నిష్ప్రయోజనంగా మారే ప్రమాదం ఉందనే అనుమానాలు తెలంగాణ ప్రజల్లో ఉన్నాయని వివరించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కేంద్రం సాంకేతిక అనుమతులు కోరితే ఇచ్చిందని.. అంతే తప్ప కేంద్ర ప్రభుత్వ పాత్ర ఏమీ ఉండదనీ స్పష్టం చేశారు. జాతీయ నాయకత్వంతో మాట్లాడిన తర్వాత జనసేనతో పొత్తు అంశంపై స్పష్టత వస్తుంది. ఎన్డీయేలో జనసేన భాగస్వామ్యం, అందుకే తెలంగాణలో పొత్తు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుపై ఆ ప్రాంత నాయకత్వం చూసుకుంటుంది. నవంబర్ 1వ తేదీన కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ అవుతుంది. బీజేపీలో మిగిలిన స్థానాల అభ్యర్థులపై ఆరోజు చర్చ జరుగుతుంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీ వీడిన తర్వాత ఏదో ఒకటి మాట్లాడాలి .. అందుకే బీజేపీ బలహీనం అయిందని అంటున్నారని అన్నారు.

# కాంగ్రెస్ వల్లే దేశం, తెలంగాణ వెనకబాటు

(మొదటిపేజీ తరువాయి)



ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో తెలంగాణను చూసి నేర్చుకోవాలి. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారింది. దేశంలో తలసరి ఆదాయం అధికంగా ఉన్న రాష్ట్రం తెలంగాణ.. బీఆర్ఎస్ పాలనకు ఇది నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ లాంటి బేకార్ పార్టీ చెప్పే మాటల్ని నమ్మే స్థితిలో ఎవరూ లేరని తెలుసుకుంటే వారికే మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కేటీఆర్ అన్నారు. పెద్దపల్లికి చెందిన కాంగ్రెస్ నేతలు బుధవారం బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నేతలు సత్యనారాయణరెడ్డి, రామ్మూర్తి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ను నమ్మితే కర్ణాటక తరహాలోనే తెలంగాణ ప్రజలు మోసపోతారంటూ హెచ్చరించారు. రైతులకు కేవలం 3 గంటలు కరెంట్ చాలన్న కాంగ్రెస్ పార్టీ కావాలో, 24 గంటలు అన్నదాతలకు విద్యుత్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఓట్ల సమయంలో ప్రజలు ఆగమాగం కావొద్దని, ఆలోచించి వారికి మేలు చేసిన పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

# కెసిఆర్ మళ్లీ గెలిస్తే జాబ్ క్యాలెండర్

(మొదటిపేజీ తరువాయి)



బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు తమ ఇంటి పార్టీగా భావిస్తున్నారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. విద్యుత్, నీళ్లు... ఇలా ఒక్కో అంశాన్ని పరిష్కరిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పచ్చగా మారిందన్నారు. రైతు బంధు కింద రైతుల ఖాతాల్లో రూ.73వేల కోట్లు జమ చేశామన్నారు. తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని చెప్పారు. కేసీఆర్ భరోసా కింద పదిహేను కార్యక్రమాలు కొత్తగా చేపడతామన్నారు. పెద్దపల్లి జిల్లాల్లో సాగునీటి బాధ తప్పింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎక్కడ చూసిన పచ్చగా మారింది. ఎన్ని ఛాన్సులు ఇచ్చినా పని చేయని కాంగ్రెస్ పార్టీకి మళ్లీ ఒక్క ఛాన్స్ ఇస్తే ఏం చేస్తారు?. ఖర్గే సొంత రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ ఇస్తే ఇప్పుడు కర్ణాటక ఆగమయ్యింది. కర్ణాటకలో కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. 5 గంటల కరెంట్ కూడా ఉండట్లేదు. మొసళ్ళు తీసుకెళ్ళి సబ్ స్టేషన్ లో వదిలిపెట్టారు అక్కడి రైతులు. కర్ణాటక గోస మనకు అవసరమా?. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 3 గంటల కరెంట్ ఇస్తారు. దగుల్బాజీ కాంగ్రెస్ చేతికి రాష్ట్రం ఇస్తే అగమవుతాం అని మంత్రి కేటీఆర్ అన్నారు.

# నిర్మాణంలో లోపాలు లేవు

అభిప్రాయపడ్డారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపం లేదన్నారు. ఆనకట్ట కుంగిన వైపు ఇప్పటికే నీటి ప్రవాహాన్ని తగ్గించారు. ఆ వైపున ప్రవాహం పూర్తిగా తగ్గేలా అర్ధచంద్రాకారంలో కాఫర్ డ్యాం నిర్మించాలని భావిస్తున్నారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఆనకట్టను మొత్తం ఎనిమిది బ్లాకులుగా విభజించి నిర్మించినందున కేవలం ఒక్క ఏడో బ్లాకుపైనే ప్రభావం ఉంటుందని... ఇతర బ్లాకులపై ఎలాంటి ప్రభావం ఉండబోదని అంటున్నారు. నీటి నిల్వ సామర్థ్యం కొంత మేర తగ్గుతుందని, అయితే పంపులు ఎత్తిపోసేందుకు మాత్రం ఎలాంటి ఇబ్బంది ఉండబోదని చెప్తున్నారు. మేడిగడ్డ ఆనకట్ట అంశంపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీర్లతో సమావేశమైంది. కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజినీర్ అనిల్ జైన్ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ జలసౌధలో ఇంజినీర్లతో సమావేశమైంది. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ జనరల్ ఈఎన్‌సీ మురళీధరన్, ఓ అండ్ ఎం ఈఎన్‌సీ నాగేందర్ రావు, కాళేశ్వరం ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు, ముఖ్యమంత్రి ఓఎస్డీ శ్రీధర్ దేశ్ పాండే, ఇంజినీర్లు, ఎల్‌అండ్ టీ సంస్థ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. ఆనకట్ట కుంగిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంజినీర్ల కమిటీ.. మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించింది. మేడిగడ్డ ఆనకట్ట, కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి ఇంజినీర్ల ద్వారా వివరాలు తీసుకున్నారు. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లో రాష్ట్ర ఇంజినీర్లతో సమావేశమయ్యారు. ఆనకట్టకు సంబంధించిన నిర్మాణ ప్రక్రియ, తీసుకున్న జాగ్రత్తలు, సాంకేతిక అంశాలు, కుంగిపోవడానికి గల కారణాలు సహా అనేక అంశాలపై చర్చించారు. క్షేత్రస్థాయి పరిశీలన, ఇంజినీర్ల సమావేశం ఆధారంగా కేంద్ర బృందం నివేదిక సమర్పించనుంది.

# రాజగోపాల్ వెళ్లిపోవడం ఆయన వ్యక్తిగతం

- బిజెపిపై రాళ్లు వాపయడం మాత్రం సరికాదు
- తెలంగాణలో బిఆర్ఎస్‌కు బిజెపియే ప్రత్యామ్నాయం
- రాజగోపాల్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి తదితరుల స్పందన



హైదరాబాద్,అక్టోబర్25 : తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఓడించేది కాంగ్రెస్ పార్టీనేనని ఆ పార్టీలో చేరేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిద్ధమయిన వేళ..బిజెపి ఎదురుదాడికి దిగింది. రాజగోపాల్ రాజీనామాపై తెలంగాణ బీజేపీ నేతలు భిన్నంగా స్పందించారు. రాజీనామా వ్యక్తిగతమని కానీ బీజేపీపై నిందలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపికి రాజీనామా చేయడంతో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను కిషన్ రెడ్డి ఖండించారు. రాజగోపాల్ రెడ్డి అనుకున్నట్టు బిఆర్ఎస్‌కు బిజెపి పోటీ కాకుండా పోదన్నారు. ఎవరి ఇష్టం వారిది.. ఎవరి ఆలోచనలు వారివని వ్యాఖ్యానించారు. బీజేపీకి రాజీనామా చేస్తూ రాజగోపాల్‌రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తప్పుబట్టారు. బీజేపీ పోటీలో లేదని వారు అనుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనకు చెక్ పెట్టేది తామేనని కిషన్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేయడంపై ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు ఓ వైపు రక్తం చిందిస్తుంటే ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. జాతీయ నాయకత్వం సమక్షంలో ఆయన తమ పార్టీలో చేరారని, ఇప్పుడు నిందలు వేయడం సరికాదన్నారు. రాజగోపాల్ రెడ్డికి జాతీయస్థాయిలో పార్టీ మంచి స్థానం కల్పించిందన్నారు. నరేంద్ర మోదీ కచ్చితంగా మూడోసారి ప్రధాని అవుతారన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఏం చేసిందో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. బీజేపీ అందరిలోనూ జాతీయ భావాన్ని పెంపొందిస్తుందన్నారు. జనసేన, బీజేపీ కలిసి తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాజ గోపాల్ రెడ్డి రాజీనామా చేయాల్సింది కాదని ఈటల రాజేందర్ అన్నారు. రాజకీయాల్లో రాజగోపాల్ రెడ్డి సీనియర్ నాయకులని అన్నారు. పార్టీ మారె ముందు అలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుండేది కాదని తెలిపారు. మొన్ననే బీఆరెస్ కు.. బీజేపీయే ప్రత్యామ్నాయమని చెప్పిన రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు ఎలా మాట మార్చారని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్‌ని తాను ఓడించడం ఖాయమని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి పాసింగ్ క్లౌడ్ వంటి వారని మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీజేపీ తెలంగాణలో ఎప్పుడూ బలంగానే ఉందని... ఉంటుందని, కానీ కొందరు నేతలు అలా వచ్చి వెళ్తుంటా రన్నారు. తాను లోక్ సభకు పోటీ చేయాలనుకుంటున్నట్లు స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరినప్పటి నుంచి ఆయన శరీరం మాత్రమే బీజేపీలో ఉందని, కానీ ఆత్మ కాంగ్రెస్ పార్టీలో ఉండిపోయిందని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆయన బీజేపీకి రాజీనామా చేయడం బ్రేకింగ్ న్యూస్ ఏమీ కాదని, అందరూ ఊహించిందే అన్నారు. రాజగోపాల్ రెడ్డి చెప్పినంత మాత్రాన బీఆర్ఎస్‌కు తమ పార్టీ ప్రత్యామ్నాయం కాకుండా పోదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కేసీఆర్‌ను ప్రగతి భవన్ నుంచి పంపించివేయాలని రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే అన్నారు.

# పిసిసి చీఫ్ రేవంత్‌తో వ్యక్తిగత విభేదాలు లేవు

**రాజకీయ విభేదాలు సర్వసాధారణమే**

**బిఆర్ఎస్,బిజెపి రెండూ ఒక్కటే**

**కెసిఆర్ నియంతృత్వాన్ని దెబ్బతీసేది కాంగ్రెస్ మాత్రమే**

**పార్టీ ఆదేశిస్తే గజ్వేల్‌లో పోలీకి కూడా సిద్ధమే**

**మీడియా సమావేశంలో రాజగోపాల్ రెడ్డి**

రంగారెడ్డి,అక్టోబర్25 : పిసిసి చీఫ్ రేవంత్‌తో రాజకీయ విభేదాలే తప్ప వ్యక్తిగత విభేదాలు లేవని మాజీ ఎమ్మెల్యే, బిజెపికి రాజీనామా చేసిన రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. రాజగోపాల్‌రెడ్డి పార్టీలోకి వస్తానంటే ఒక మెట్టు దిగుతా అని రేవంత్ రెడ్డి చాలా సార్లు అన్నారు. నా జీవితంలో ఇది అతిపెద్ద నిర్ణయం. రేవంత్ నాకేమైనా శత్రువా?. కొన్ని సందర్భాల్లో బేధాభిప్రాయాలు ఉంటాయి. పీసీసీ పదవి శాశ్వతం కాదు. మునుగోడులో గెలిచామని బీఆర్ఎస్ వాళ్ళు చెప్పుకొగలుగుతున్నారా?. కేసీఆర్‌ని తప్పుకుండా జైలుకు పంపుతాం' అని రాజాగోపాల్ చెప్పుకొచ్చారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కమలం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రాజీనామా అనంతరం మొదటిసారి మొయినాబాద్‌లోని తన ఫామ్ హౌస్ వేదికగా మీడియా మీట్ నిర్వహించి.. అసలు తాను రాజీనామా ఎందుకు చేయాల్సి వచ్చింది..? ఎందుకు కాంగ్రెస్‌లోకి మళ్లీ ఎందుకు చేరాల్సి వచ్చిందనే విషయాలను వివరించారు. ఇదే మీడియా ముఖంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి గురించి కూడా మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే గజ్వేల్‌లో కేసీఆర్ పై పోటీ చేస్తాను. కేసీఆర్‌కు దమ్ముంటే మునుగోడులో పోటీచేసి గెలవాలని సవాల్ విసురుతున్నాను. అధిష్ఠానం అవకాశం ఇస్తే కేసీఆర్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని అన్నారు. అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో 27వ తేదీన కాంగ్రెస్‌లో చేరుతున్నాను. మునుగోడు, ఎల్బీ నగర్ టికెట్ ఇస్తానని బీజేపీ చెప్పింది. బీజేపీకి నేను పనికిరాను అని అధిష్ఠానానికి చెప్పాను. నాకు టికెట్ వద్దని అధిష్ఠానానికి క్లియర్‌కట్‌గా చెప్పాను. కమ్యూనిస్టులను మోసం చేసింది కేసీఆర్. టికెట్ కోసం కాంగ్రెస్‌లోకి రావడం లేదు. రాష్ట్రంలో నియంత పాలన పోవాలంటే కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలి. నేను ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అయ్యాను.. ఇంకేం పదవులు కావాలి నాకు..?. బీజేపీ– బీఆర్ఎస్ ఒకటే. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అంటే ఇప్పటికీ గౌరవం ఉంది. కాంగ్రెస్ మహాసముద్రం. బీజేపీలోనే ఉండాలని నిన్నటి వరకు అనుకున్నాను. సర్వేలు, ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నాయి. ప్రజల మనిషిని కాబట్టి ప్రజలు చెప్పినట్టే వింటాను' అని రాజగోపాల్ రెడ్డి చెప్పుకొచ్చారు. మునుగోడులో ఓడిపోయినప్పుడు బాధపడలేదు. ఏ తప్పు చేయకుండా, మచ్చ లేకుండా నిజాయితీగా పనిచేశాను. నేను అమ్ముడు పోయానని కొందరు అన్నప్పుడు బాధపడ్డాను. దిగజారి నాపై విమర్శలు చేసినందుకు మనసులో ఏడ్చాను. నాపై విమర్శలు చేసిన వారు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారు..?. నాపై ఆరోపణలు చేసిన వారు గుండెపై చేయి వేసుకొని సమాధానం చెప్పాలి. నన్ను కొనగలిగే శక్తి పుట్టలేదు.. పుట్టబోదు. నేను ఎక్కడ రాజీ పడలేదు. నా జీవిత ఆశయం కేసీఆర్‌ను గద్దె దించడమే. చేతిలో చిల్లిగవ్వ లేని కేసీఆర్ ఇప్పుడు లక్షల కోట్లు దోచుకున్నాడు. కేసీఆర్ మొహంలో రక్తం లేదు. ఓడిపోతామనే భయం కేసీఆర్‌లో కనిపిస్తోంది. ఉద్యమంలో పని చేసిన వాళ్ళని కలిసి తప్పు చేశామని కాళ్ళు పట్టుకుంటున్నారు. బావ బామ్మర్ధులు కలిసి చిన్న చిన్న నాయకు లను కూడా కొనే ప్రయత్నం చేస్తున్నారు' అని కేసీఆర్‌పై రాజగోపాల్ విమర్శల వర్షం కురిపించారు.

# ఇందుర్తి గ్రామ పంచాయితీ పరిధి ఘనంగా అమ్మవారి శోభాయాత్ర

చిగురుమామిడి అక్టోబర్ 25 (ప్రజా మంటలు) : చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామ పంచాయితీ పరిధి (చింతలపల్లి) లో దుర్గాదేవి నవరాత్రుల మహోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారి చీరలు, లడ్డు, కుంకుమ భరణి, కలశం, గుమ్మడికాయలను వేలంపాట వేశారు. అమ్మవారి కలశం, చీరను కమటం రామదాసు లక్ష్మీ దంపతులు, లడ్డును కమటం శ్రీనివాస్ వేలం పాటలో పొందారు..అనంతరం భక్తులందరికీ ప్రసాదం ఇవ్వడం జరిగింది.. ప్రతి సంవత్సరం తొమ్మిది నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తామని కమిటీ వారు తెలిపారు... ఈ వేడుకలలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కముటం అనిల్ ,ఉపధ్యక్షుడు కముటం శ్రీనివాస్, క్యాషియర్ మారెళ్ళ మహేష్, డైరెక్టర్లు కుట్ల సంపత్,కముటం బాలయ్య,మారెళ్ళ వెంకటి,కుట్ల రాజమౌళి,కముటం పరశురాములు,కముటం శంకర్,కుట్ల తిరుపతి ,మారెళ్ళ విజయ్,మారెళ్ళ అంజి,కముటం శ్రీనివాస్ (ప్రభాస్)కముటం శ్రీనివాస్,కముటం కిషోర్,కముటం రాకేష్,కుట్ల మణికంఠ,కముటం సందీప్ కుమార్,కుట్ల శివకుమార్,కముటం సందీప్, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో కోలాటాలు ఆడుతూ పాడుతూ నృత్యం చేస్తూ అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.





# ఐటికారిడార్‌లో జంకుతున్న ప్రతిపక్షాలు

(మొదటిపేజీ తరువాయి)



చాలా మందే ఉన్నారు. ఇలాంటి చోట ఓటర్ల ఆలోచన ఎలా ఉంటుందో తెలియక ప్రతిపక్ష పార్టీల నుంచి టికెట్ ఆశిస్తున్న వారు సతమత మవుతున్నారు. అదేసమయంలో శేరిలింగంపల్లి నుంచి అధికార పార్టీ బీఆర్ఎస్ అభ్యర్థిగా, సిట్టింగ్ ఎమ్మెల్యే అరికెపూడిగాంధీ, రాజేంద్రనగర్ నుంచి ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ లు ఐటీ కారిడార్‌లో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెబుతూ ప్రజల్లో తిరుగుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే ప్రత్యర్థి పార్టీలకు అందనంత వేగంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరవుతూ ఉంటే కాంగ్రెస్, బీజేపీల నుంచి అభ్యర్థులెవరో తెలియని ఆయా పార్టీల క్యాడర్‌లో నెలకొంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ కేంద్రంగా జరిగిన అభివృద్ధిని చూస్తే అత్యధికంగా ఐటీ కారిడార్ పరిధిలోనే జరిగింది. ఈవిషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తిస్తున్నారు. కొత్తగా వందలాది ఐటీ కంపెనీలతో పాటు ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, లింకురోడ్లు, తాగునీరు, విద్యుత్? ఇలా ఎన్నో అంశాల్లో అభివృద్ధి ఐటీ కారిడార్ ఎక్కువ జరగడంతో అధికార పార్టీపై ప్రజల్లో ఎంతో సానుకూలత ఉంది. అలాంటి చోట తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న ఆలోచన ఒకవైపు ఉంటే? టికెట్ ఎప్పుడు ఎవరికి ఇస్తారో అన్న దానిపైనే ఎక్కువగా ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల గడువు సమీపిస్తున్నా టికెట్లు ఖరారు కాకపోవడం ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు ప్రతికూలంగా మారతాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఖరారైన తర్వాత ప్రజల వద్దకు వెళ్లేందుకు సరిపడా సమయం లేకపోతే గెలుపు అంత సులువు కాదనే అభిప్రాయం ఆయా పార్టీల నాయకుల నుంచే వ్యక్తమవుతోంది.

# అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



తెలంగాణ రాష్ట్రంలోని నేడు అనేక ప్రభుత్వ జూనియర్ మరియు కళాశాలల్లోని అతిథి అధ్యాపకులు నిత్యం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 2012 లో అతిథి అధ్యాపకుల ( గెస్ట్ లెక్చరర్స్ ) ఉద్యోగ వ్యవస్థని ప్రారంభించారు. ప్రారంభంలో పీరియడ్ కి కేవలం 150 రూపాయలు చొప్పున నెలకు 72 పీరియడ్స్ మాత్రమే బోధించే వెసులుబాటు ఆ అతిథి అధ్యాపకులకు లభించేది. ఆ రకంగా వారు నెలకు కేవలం 10,800 రూపాయలు ఆర్జిస్తూ ఆ ఉద్యోగాల్లో బ్రతుకులు భారంగా కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు చొరవతో పీరియడ్ కి 300 రూపాయలు పెరగడంతో నెలకి 21,600 రూపాయలు క్రమంగా పెరిగాయి. కాలక్రమేణా ఈ మొత్తం 28,000 లకు పెరిగిననూ ధరలు చుక్కలంటుకుంటున్న ప్రస్తుత రోజుల్లో ఆ చాలీ చాలని జీతాలు ఏమాత్రం సరిపోక వారు మరింతగా అప్పులపాలు కావాల్సిన దుస్థితులు నెల కొం టున్నాయి. 2018 నుండి ప్రభుత్వమే నిర్దిష్ట త్రీమెన్ కమిటీతో ఇంటర్వ్యూలు డెమోలు నిర్వహించి వివా దాలకు తావులేకుండా అతిథి అధ్యాపకుల ఎంపిక ప్రక్రియని సమర్ధ వంతంగా నిర్వహిస్తుంది.

నేడు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది అతిథి అధ్యాపకులు ఈ 2023 – 2024 విద్యా సంవత్సరంలో గత 6 నెలలుగా నయా పైసా జీతాలు పొందలేక అనేక అవస్థలకు గురవుతున్నారు. గత అసెంబ్లీలో సాక్ష్యాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర రావు మాట్లాడుతూ 'అతిథి అధ్యాపకుల పొట్ట కొట్టకూడదు అని, వారికి ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలి' అని ఆదేశించిననూ ఇప్పటి వరకు ఏ విధమైన పురోగతి కనిపించకపోవడం విచారకరం. ఫలితంగా అతిథి అధ్యాపకులు జీతాలు పొందలేక బతుకులు భారమై పండుగ రోజులలో కూడా పస్తులు ఉండాల్సిన విషమ పరిస్థితులు నెలకొన్నాయి. గెస్ట్ లెక్చరర్లకు సంవత్సరంలో మొత్తంగా వచ్చే 7నెలల జీతాలలో 6 నెలల జీతాలను అధికారులు పెండింగ్ లో ఉం చ డం ఏమాత్రం సమంజసం కాదు. ముఖ్యంగా అతిథి అధ్యాపకులుపడుతున్న బాధలు మరియు కష్టాలు వర్ణణాతీతం.

నేడు అతిథి అధ్యాపకులు ఉద్యోగ భద్రతకు నోచుకోకపోగా కనీసం పనికితగ్గ వేతనాలను కూడా పొందలేక ప్రతినిత్యం అనేక సంఘర్షణలకు గురి అవుతున్నారు. అతిథి అధ్యాపకులు నీతి–నిజాయితీతో మరియు నిబద్ధతతో సమర్ధవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ విద్యావ్యాప్తికి ఎంతగానో దోహద పడుతున్నారు. సెలవు రోజుల్లోనూ సైతం వారు జీతాలకు ఏమాత్రం నోచుకోవడం లేదు. పైగా వారు బోధించిన పీరియడ్ల చొప్పున లెక్కించి జీతాలని నిర్ణయించడం అసహేతుకమే అవుతుంది. అందువలన వారికి పీరియడ్ల వారిగా కాకుండా సర్వసాధారణంగా చెల్లింపులు చేసే నెలవారీగాను జీతాలు చెల్లించాల్సిన అవసరం ఉంది. అలాగే వారు బదిలీ అయిన చోట తక్షణమే రీ–ప్లేస్మెంట్ కల్పించాలి.

అతిథి అధ్యాపకులు గతంలో ఆర్థిక భారాలతో ఆత్మహత్యలు చేసుకున్న హృదయవిదారక ఘటనలు ఉండడం గమనార్హం. అతిథి అధ్యాపకులు కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసులు కూడా సమర్ధవంతంగా తీసుకుని రెగ్యులర్ ఉద్యోగులకు ఏమా త్రం తీసిపోకుండా బాధ్యతలు నిర్వహించారు. వారు అడ్మిషన్ ప్రక్రియలోనూ కూడా సమర్ధవంతంగా పాలుపంచుకుని విద్యావ్యాప్తికి కృషి చేసి తమవంతు బాధ్యతగా నిరంతరం ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నారు. అంతి మంగా వారు కళాశాల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదప డుతున్న ఆ అతిథి అధ్యాపకులకు చెల్లించాల్సిన జీతాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి జీతాల చెల్లింపు దిశగా చొరవ చూపాలి. అలాగే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నివేదించిన ఆర్డర్ ప్రకారం నేటికిని విధుల్లోకి తీసుకొనబడని 200 మంది అతిథి అధ్యాపకులు తక్షణమే విధులలోకి తీసుకోవాలి. నేడు రాజ్యమేలుతున్న కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఊరు–వాడలు తిరిగి ఆయా విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల వైపు మళ్లించి ర్యాంకులు సాధింపజేయడంలో విశేష కృషి సాగించి ప్రభుత్వ విద్యని పరిపుష్టం చేసిన అతిథి అధ్యాపకుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.

**- జె.జె.సి.పి.బాబూరావు**

**రీసెర్చ్ స్కాలర్, 94933 19690.**

# కాంగ్రెస్,బిజెపి రెండు పార్టీల తీరు ఒక్కటే !

కాంగ్రెస్,బిజెపిల్లో ఇప్పుడు అధికారం కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం అయ్యాయి. చాలాకాలం తరవాత ఈ రెండు పార్టీ రాజకీయం సామీప్యానికి, సారూప్యానికి వచ్చింది. కొంచెం అటుఇటుగా రెండుపార్టీల్లో పెత్తనం అంతా ఇద్దరి చేతుల్లోనే ఇమిడి ఉంది. కాంగ్రెస అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ఉన్నా పెత్తనం అంతా సోనియా, రాహుల్‌దే. వారిని కాదని కాంగ్రెస్ నేతలు అడుగు కూడా ముందుకు వేయరు. పైకి హడావిడి కనిపించినా లోపలంతా ఆ ఇద్దరి ఆదేశాలకు హుజూర్ అనక తప్పదు. బిజెపిలో జెపి నడ్డా అధ్యక్షస్థానంలో ఉన్నా పెత్తనం అంతా మోడీ, అమిత్ షాలదే. కాంగ్రెస్ ముక్త భారత్ అని మోడీ పిలుపునిస్తే... మోడీ ముక్త భారత్ అని కాంగ్రెస్ తదితర పార్టీల నినాదంగా మారింది. ప్రధానంగా బిజెపి ప్రజాస్వామ్యం నుంచి ఏకస్వామ్యం వైపునకు చేరుకుంది. ఎందరో మహామహులకు పుట్టినిల్లుగా..వేదికగా మారిన బిజెపి ఇప్పుడు తిరుగులేని నియంత చేతుల్లోకి మారింది. చివరకు తెలంగాణలో పార్టీని విజయవంతంగా నడుపుతున్న బండి సంజయ్‌ను అర్థాంతరంగా తొలగించడంతో ఇక్కడ..పార్టీ పట్టు కోల్పోయినా పట్టించుకోవడంలేదు. అంతకుమించిన పరమార్థం ఏదో ఉంటే తప్ప పార్టీని పణంగా పెట్టరన్నది ఒక వాదన. అయితే.. పార్టీని ఒకరి గుప్పిట్లో ఉంచడం ఇష్టం లేక చేసిన పనిగా ఇప్పటికీ చర్చించుకుంటున్నారు. అయినా మోడీ నాయకత్వంలోని బిజెపిలో ఒక్కరు కూడా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించలేదు. సరికదా ఎందుకని ప్రశ్నించలేదు. పార్టీ అథఃపాతాళానికి పడిపోయినా పట్టించుకోలేదు. ఎంతగా అంటే ఇప్పుడు తెలంగాణ ఎన్నికల్లో పార్టీని ముందుండి నడిపే సమర్థ నాయకత్వం తెలంగాణలో లేకుండా పోయింది. ఇది కూడా ఓ రాజకీయ ఎత్తుగడ కావచ్చు..రేపటి ఎన్నికల్లో బిజెపి ఒకటి రెండు సీట్లు సాధిస్తే తప్పకుండా అవి గులాబీ వనంలో పూస్తాయని చెప్పడానికి ఇంతకన్నా తెలివి అవసరం లేదు. ఇదంతా కాంగ్రెస్ దూకుడుకు అడ్డుకట్టవేసే ప్రయత్నంగా కూడా అనుకోవచ్చు. కాంగ్రెస్‌ను నిలువరించాలంటే బిఆర్‌ఎస్‌ను ఎగదోయాలి. అందుకు బిజెపి కొంత తగ్గాలి. ఇదో రకమైన స్ట్రాటజీగా రాజకీయ పండితులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. నిజానికి మోడీని నిలవరించే పాతతరం నేతలు బిజెపిలో లేరు. ఉన్నవారిలో కొందరు దివంగతులయ్యారు. అద్వాణీ, మురళీ మనోహర్ జోషి వంటి ఒకరిద్దరు నేతలు మాత్రమే మిగిలిపోయారు. వృద్ధాప్యం కారణంగా వారి నెవరూ పట్టించుకోవడం లేదు. అద్వాణీ ప్రోత్సహించినప్పుడు ముందువరసలో ఉన్న మోడీ కూడా ఆయన పెద్దరికానికి ఏనాడు గౌరవం ఇవ్వలేదు. ఈ క్రమంలో మిగిలివున్న పాతతరం వాసన ఉన్న వారిని నరేంద్ర మోడీ క్రమంగా ప్రక్కన పెడుతున్నారు. ఇక మిగిలిందల్లా రాజ్‌నాథ్ సింగ్, గడ్కరీలు మాత్రమే. వచ్చే ఎన్నికల నాటికి వారు కూడా అతర్థానం అయినా ఆశ్చర్య పడాల్సింది లేదు. ఇదంతా కేవలం మోడీ తనకు ఎదురు లేకుండా చేసుకునే రాజకీయ సోపానపటంగా చూడాలి. ఇకపోతే నితిన్ గడ్కరి, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను బిజెపి పార్లమెంటరీ బోర్డు నుంచి పక్కన పెట్టారు. రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్‌ను, రాజస్థాన్‌లో బలమైన నేతగా ఉన్న వసుంధరారాజే, ఛత్తీస్‌గఢ్‌లో రమణ్ సింగ్ ను పక్కన పెట్టారు. కర్ణాటకలో యడ్యూరప్పను బలవంతంగా తప్పించారు. ఉమాభారతి, సంజయ్ జోషి తదితరులు ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. మంత్రులుగా ఉన్న రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జవదేకర్ తర్వాత ఉద్వాసనకు గురయ్యారు. కాంగ్రెస్‌లోనూ రాహుల్‌కు పెద్దరికం తగ్గకుండా సోనియా చూసుకుంటు న్నారు. ఖర్గేను అధ్యక్షుడిగా ఎన్నుకున్నా కేవలం పైకి కనిపించే నేత మాత్రమే. ఆయన కూడా సోనియా, రాహుల్ చెప్పే ఆదేశాలను పాటిస్తుంటారు. స్వతంత్రంగా ఎలాంటి నిర్ణయం తీసుకునే సత్తాలేని వృద్ధనేత. పివి నరసింహారావు లాంటి నేత ఎదిగినా ఐదేళ్లు కూడా భరించలేకపోయారు. ఆయనను తరవాత అవమానించి అడ్రస్ లేకుండా చేశారు. ఇలా కాంగ్రెస్, బిజెపిల్లో సారూప్యతలు కనిపిస్తున్నాయి. ఇక రాష్ట్ర పరిస్థితికి వస్తే ..తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పోటీలో నిలదొక్కుకునే పరిస్థితి లేదని రూఢి అయ్యింది. బండి సంజయ్ చేసిన పోరాటం బూడిదలో పోసిన పన్నీరు అయ్యింది. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి కుటిల రాజకీయాలకు బండిని బలిచేశారు. పోటీ చేయడానికి కూడా ఎవరు ముందుకు రాని దుస్థితిలోకి జారింది. ఇదే కోరుకుంటే ప్రజలు చేయగలిగిందేమీ లేదు. ఇకపోతే అసలు ఇప్పుడున్న కేంద్రమంత్రులకు కానీ, రాష్ట్ర స్థాయిలో బలమైన నేతలకు గానీ గుర్తింపు ఉందా అంటే లేదనే చెప్పాలి.కాంగ్రెస్ పార్టీలో అయితే ఉన్నత స్థానం వారసుడికోసం శాశ్వతంగా రిజర్వు అయి ఉంటుంది. దానిని ఆ పార్టీ వదులుకోదు. ఖర్గేలాంటి వారు వచ్చినా అది కళ్లకు గంతలు కట్టే యత్నమే తప్ప మరోటి కాదు. బిజెపి అలాంటిది కాదు. సాధారణ కార్యకర్తకు కూడా ఉన్నత స్థాయికి ఎదిగి,అంకిత భావం, సామర్థ్యం, సేవాచరిత్ర ద్వారా నాయకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం మా పార్టీ కల్పిస్తుంది. అందుకే ఆనాటి నేతలు వాజ్‌పేయ్, అద్వానీ తదితరులంతా ఎన్ని విమర్శలు వచ్చినా గర్వంగా ఉందని చెప్పేవారు. పార్టీలో ఎందరినో వెన్నుతట్టి ప్రోత్సహించేవారు. అలా ప్రోత్సహిస్తే వచ్చిన వారిలో మోడీ ఉన్నారని గుర్తించాలి. యువనేతల విషయంలో ఎలాంటి కొరతా రాకుండా చూసుకునేవారు. పార్టీకోసం పనిచేసేవారిని గుర్తించి ముందుకు తీసుకుని వచ్చేవారు. అలా వచ్చిన వారిలో ప్రమోద్ మహాజన్, వెంకయ్యనాయుడు, సుష్మాస్వరాజ్, జైట్లీ లాంటి నేతలు ఎందరో ఉన్నారు. కానీ ఇప్పుడు అలా ప్రోత్సాహం దక్కే నేతలు లేరు. యూపిలో యోగి ఆదిత్యనాథ్ తనకుతాను నేతగా ఎదిగారు. ఆయనకు రాజకీయ యావ లేదు కనుక ప్రజాసేవలో ఉంటూ.. మంచినేతగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఆయన జోలికి వెళితే చేతులు కాల్చుకుంటామనే అటువైపు చూడడం లేదు. కాంగ్రెస్‌లో వారసత్వ ద్వారాలు తెరుచుకునే ఉంటాయి కనుక రేపు ప్రియంక తనయుడు కూడా నేత అయ్యే ఛాన్స్ ఉంది. కానీ బిజెపిలో నేతలను అణగదొక్కడం వల్ల రెండోశ్రేణి నేతలు ఎదగడం లేదు. మోడీ తనతరవాత ఎవరన్నది లేకుండా చేసే క్రమంలో పార్టీని భూస్థాపితం చేస్తున్నామని గుర్తించడం లేదు.

# తెలంగాణ సమాజ సజీవ చిత్రనే ఆమె రచన అంతర్యం

## అక్టోబర్ 26... మాదిరెడ్డి సులోచన జయంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

తెలుగునాట నవలల్ని విశేషంగా చదివింపచేసే అలవాటు చేసిన రచయితల్లో మాదిరెడ్డి సులోచన ఒకరు. ఆనాడు కాల్పనిక ప్రభావంతో రచనలు చేసిన వారిలో ఆమె ఒకరు. ఊహజనిత చిత్రణ కంటే వాస్తవిక జీవిత చిత్రణకు ప్రయత్నించారు. ప్రేమలు, పెళ్ళిళ్ళు కంటే కుటుంబ జీవితానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ కథా రచయిత్రి అవార్డులు పొందారు. తెలంగాణ రచయిత్రుల సాహిత్య ప్రస్థానంలో మాదిరెడ్డి సులోచన ఒక మైలురాయి. ఆచార్య పాకాల యశోదారెడ్డి తరువాత తెలంగాణ పలుకుబడి, తెలంగాణ స్థానీయతను రచనల్లో చూపించిన రచయిత్రి మాదిరెడ్డి.

మారుతున్న కాలంలో మారని విలువలను తెలియ జెప్పడంతో పాటు స్త్రీలను చైతన్య వంతులను చేసే ధ్యేయంతో నవలా యజ్ఞం సాగించిన రచయిత్రి మాదిరెడ్డి సులోచన. సమాజం విధించే కుహనా కట్టుబాట్లు, ఆచారాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని, జీవితాలను తీర్చిదిద్దుకున్న పాత్రలు మాదిరెడ్డి నవలల్లో కనిపిస్తాయి. అలాగే, మార్పులకు లోనవుతున్న ఆర్థిక విధానాలతో ప్రభావితమైన సామాజిక విలువలు, ఆ క్రమంలో విపరీతమైన సంఘర్షణలకు లోనైన స్త్రీల జీవితాలకు కూడా సులోచన నవలలు అద్దం పడతాయి.




సమాజంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఎన్ని తరాలు మారినా, మారని మానవ నైజాలు, ప్రవృతులూ, ప్రేమ , ద్వేషం, స్వార్థం లాంటివి మాదిరెడ్డి సులోచన నవలలో స్పష్టంగా కనిపిస్తాయి. అర్ధ శతాబ్ది క్రితం, తెలంగాణ వాతవరణం, మానవ సంబంధాలూ కలిపి చక్కనైన కుటుంబ కథా నవలలను వ్రాశారు. ఆమె నవలలలో ఎక్కువగా మధ్య తరగతి కుటుంబాలలలో ఎదురయ్యే సమస్యలు కనిపిస్తూ వుంటాయి. మన చుట్టూ వుండే వాతావరణం ప్రతిబింబిస్తూ వుంటుంది. ఆ నవల చదువుతూ వుంటే ఇది ఎక్కడో మనమధ్యే జరిగిందే అన్నట్లు అనుభూతిని కలిగిస్తుంది.

మాదిరెడ్డి సులోచన (26.10.1935 - 16.2.1983) మహబూబ్ నగర్ జిల్లా శంషాబాద్ లో 1935 అక్టోబర్ 26న ఒక భూస్వామ్య కుటుంబంలో మామిడి రామకృష్ణారెడ్డి, మాణిక్యమ్మ దంపతులకు జన్మించారు. ఆ రోజుల్లో దొరలు, దేశముఖ్ ల ఇళ్ళల్లోని ఆడపిల్లలు ఘోషా పాటించడం వల్ల సులోచన ప్రాథమిక విద్యను ఇంట్లోనే పూర్తి చేసుకున్నారు. కొంతకాలం ఆర్య సమాజ్ గురుకుల పాఠశాల, బేగం పేటలో చదువుకుని మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి కళాశాల, నారాయణ గూడలో బి.ఎస్సీ డిగ్రీ చదివారు. భువనగిరి, నల్గొండ జిల్లా వాస్తవ్యులైన మాదిరెడ్డి రామచంద్రారెడ్డితో 1952లో వివాహం జరిగింది. వివాహం తర్వాత భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించారు. అలా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి బి.యిడి ఎం.ఎ., ఎం.యి.డి పూర్తి చేశారు.

తర్వాత మాదిరెడ్డి సులోచన ఉపాధ్యాయవృత్తిలో చేరి 1971 వరకు సుమారు పది సంవత్సరాలు కెమిస్ట్రీ ఉపాధ్యాయినిగా సెయింట్ జాన్స్ హైస్కూలులో పనిచేశారు. బోధనను తన వృత్తిగానే కాక ప్రవృత్తిగా కూడా మలచుకున్న ఉత్తమ పాటు ఇథియోపియా, జాంబియా దేశాలకు వెళ్ళి అక్కడ కూడా కొంతకాలం ఉపాధ్యాయినిగా పనిచేశారు.

1965 లో ' జీవనయాత్ర ' పేరుతో ప్రారంభమైన ఆమె నవలా ప్రస్థానం తరంగాలు , కలహంస, అంద గాడు, అపురూప , నాగ మల్లికలు, సంధ్య, శిక్ష, పూల మనసులు, మిష్టర్ సంపత్ ఎం.ఎ, లాహిరి, సజీవ స్మృతులు, స్నేహ ప్రియ, రాలిన రేకులు, నవతరం, ఎంత ఘాటు ప్రేమయో, పంతులమ్మ, వారసులు, కలకాదు సుమా, వంశాంకురం, అందని పిలుపు, నెలవంక, బిందు పథం, సుప్రియ, గడ్డితినే మనుషులు, మరో ప్రేమకథ, గాజు బొమ్మలు, ప్రేమ పంజరం, అపరంజి, సంసార నౌక, పుణ్య పురుషులు, ఋతుచక్రం, చిగురాకులలో చిలకమ్మ, మీరైతే ఏం చేస్తారు, ఆశయాల ఆఖరి మెట్టు, అధికారులు - ఆశ్రిత జనులు, సంధ్యారాగం, గెలుపు నాదే, అభినేత్రి, ఇల్లు కట్టి చూడుపెళ్ళి చేసి చూడు, శ్రీనిలయం, సృష్టిలో తియ్యనిది లాంటి 72 నవలలతో పాటూ దాదాపు 150 కథలు, 21 నాటికలు, 10 ఏకాంకికలు రాశారు

. వీరి రచనలు ఆనాటి దిన, వార, మాస పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. ఆమె రచించిన 10 నవలలు మేన కోడలు, ప్రేమలు - పెళ్ళిళ్ళు, ఈ కాలం పిల్లలు, ఈ తరం మనిషి , కళ్యాణి, కలవారి సంసారం, చందమామ, తరం మారింది మొదలైనవి సినిమాలుగా నిర్మించ బడ్డాయి. 1977 లో తరం మారింది సినిమాకు నందిఅవార్డు లభించింది. ఆమె రచనలపై అనేక పరిశోధనలు జరిగాయి. 1965 నుండి రచనలు ప్రారంభించిన మాదిరెడ్డి సులోచన 1983 ఫిబ్రవరి 16న అకాల మరణం చెందే వరకు రచనను కొనసాగించారు.

గృహలక్ష్మి నవలకు 1978లో స్వర్ణ కంకణము లభించింది. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ కథా రచయిత్రి అవార్డులు పొందారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు విభిన్న సామాజిక సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని నవలలు వ్రాసి ఆంధ్ర పాఠకుల హృదయాలలో చిర స్మరణీయంగా నిలచి పోయిన మాదిరెడ్డి సులోచన 1984లో ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన దుర్ఘటనలో మరణించారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను** mantalukathalu@gmail.com **కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# ప్రాణాలు తీసిన స్వార్థం



పిల్లలూ, అమ్మ మీకు తినటానికి ఏమైనా పెట్టినప్పుడు మీరు మీ అక్క చెల్లెళ్ళతోనూ, అన్నదమ్ములతోను, స్కూల్లో అయితే స్నేహితులతోనూ పంచుకు తింటారు కదా. అమ్మ చెప్తుంది కూడా షేర్ చేసుకోమని. అది చాలా మంచి పద్ధతి. దానివల్ల కలసి మెలసి వుండటం అలవాటవుతుంది.అలా షేర్ చేసుకోవటం ఇష్టంలేని ఒక పిట్ట, కనబడ్డ ఆహారమంతా తనే తినాలనే స్వార్థంతో తన ప్రాణాలే పోగొ ట్టుకుంది. ఆ కథ చెప్పనా!? అనగనగనగా ఒక దట్టమైన అడవి. అడవి అంటే బోలెడు జంతువులూ, పక్షుల్లూ వుంటాయికదా. ఆ అడవిలో కూడా బోలెడు జంతువులూ, పక్షులూ నివసిస్తూ వుండేవి. ఈ మధ్య మనుష్యులు చెట్లు, అడవుల ప్రాధాన్యతని గుర్తించకుండా చెట్లనన్నింటినీ కొట్టేసి, చెరువులను పూడ్చేసి వాళ్ళు వుండటానికి ఇళ్ళు కట్టుకుంటున్నారు. కానీ దానివల్ల పర్యావరణానికి తీవ్ర ప్రమాదం .. బాధ పడేది ఎవరు? .. ప్రాణులు.. జంతువులూ, పక్షులే కాదు .. వాళ్లకన్నా ఎక్కువగా మనుష్యులకే హాని. ఈ సంగతి మీకూ తెలుసు కదా. అందుకే మీరు మొక్కలు బాగా పెంచుతున్నారు కదా. మీరు పెద్దవాళ్ళయ్యేసరికి అవ్వన్నీ పెద్ద చెట్లవుతాయి. ఇప్పుడు కథలోకి వద్దాము. అలా చెట్లన్నీ కొట్టేయటంతో ఆ సంవత్సరం ఎండలు విపరీతంగా వుండి ఏ ప్రాణులూ తట్టుకోలేక పోతున్నాయి. ఆ అడవిలో వుండే చాలా జంతువులు అప్పటికే వేరే అడవులకి పారిపోయాయి.పక్షులు .. వాటికి మనుష్యులుతో అలవాటే కదా..అందుకని ఆహారం తేలికగా దొరుకుతుంది కదా కొన్నాళ్ళు చూద్దాములే అని ఆగాయి. కానీ కొన్నాళ్ళయ్యేసరికి అవి కూడా ఎండ వేడిని తట్టుకోలేక అంతా కలిసి వేరే అడవికి వెళ్ళాయి. అడవయితే మారాయిగానీ, అంతా కొత్త ప్రదేశం. ఆహారం ఎక్కడ దొరుకుతుందో తెలియక కొంత ఇబ్బంది పడుతున్నాయి అన్ని పక్షులూ. వెతికీ వెతికీ విసిగిపోతున్నాయి. కొన్నయితే అర్థాకలితో కూడా వుంటున్నాయి. కానీ ఒక చిన్న పిట్ట మాత్రం చాలా సంతోషంగా వుంది. అది వచ్చే దోవలో కొన్ని ధాన్యపు బస్తాలు తీసుకెళ్తున్న బళ్ళని చూసింది. అవి ఒక రైస్ మిల్లు దగ్గర ఆగి వున్నాయి. అక్కడ ఆ బస్తాలు దించటం, బియ్యం బస్తాలు ఎక్కించటం జరుగుతూ వుండటంతో కింద ధాన్యం, బియ్యం చాలా రాలి వున్నాయి. అది ఎవరికీ చెప్పకుండా అక్కడికి వెళ్ళి పొట్టనిండా ఆహారం తిని వచ్చేది. తోటి పక్షులకి ఈ సంగతి చెప్పలేదు ఆ పిట్ట. చెబితే అన్నీ ఆశగా ఆహారం కోసం వచ్చి గడబిడ చెయ్యచ్చు, అక్కడివారు అన్నిటినీ తోలెయ్యచ్చు, దానికన్నా తను ఒక్కతే వెళ్ళి కావాల్సినన్ని గింజలు తిని వద్దాము, మిగతావారికి ఈ ఆడవిలో ఆహారం దొరుకుతుందిలే అనుకుంది. అలాగే ఒక్కతీ వెళ్ళింది, కడుపునిండా తినివచ్చింది. ఇది ఒక్కటే పిట్ట అవటంవల్ల అక్కడివారు కూడా పట్టించుకోలేదు. రెండో రోజు కూడా ఆ చిన్న పిట్ట అలాగే అన్ని పక్షులూ ఆహారం కోసం వెళ్ళిపోయాక ఈ చిన్న పిట్ట ఒక్కతీ వెళ్ళింది రైస్ మిల్లు దగ్గరకి ఆహారానికి. అంత ఆహారం ఎదురుకుండా వుండేసరికి మైమరచి చుట్టుపక్కల ఏమి జరుగుతోందో కూడా చూసుకోకుండా ఆహారం తినసాగింది. ఎవరికీ చెప్పకుండా రావటంవల్ల ఆ ఆహారం అంతా తనకొక్కదానికే దక్కిందని సంతోషంగా పొట్టనిండి పోయినా ఇంకా తిన సాగింది. దాని దురదృష్టం. పైనుంచి ఒక డేగ చూసింది దానిని. ఆ డేగకి చాలా సంతోషం వేసింది మంచి ఆహారం దొరికింది అని సంతోషంగా కిందకి దూసుకు వచ్చి ఆ చిన్న పిట్టని లటుక్కున తన కాళ్ళతో తన్నుకెళ్ళి పోయి తినేసింది. చూశారా పిల్లలూ, ఆ పిట్ట ఆహారం అంతా తనకొక్కదానికే కావాలని స్వార్థంగా ఆలోచించటంవల్లే, అది ప్రాణాలు పోగొట్టుకుంది. అదే అన్ని పక్షులతో కలసి వుంటే ఒక దానికొకటి హెచ్చరించుకుని జాగర్త పడేవి కదా.

**పి.యస్.యమ్. లక్ష్మి**
**హైదరాబాద్,9866001629**

# భారాస ఎదురీత స్వయంకృతాపరాదమేనా ?

- **ఎమ్మెల్యేల కు ఇచ్చిన స్వేచ్ఛ భస్మాసుర హస్తంగా గా మారిందా ?**
- **స్థానిక నాయకులలో ఎందుకు ఎమ్మెల్యేలపై అసంతృప్తి ?**

**-సిహెచ్ వి ప్రాభకర్ రావు, సీనియర్ జర్నలిస్ట్**



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన అనుభవమంతా రంగరించి, రాష్ట్ర పాలనలో శాసన సభ్యులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి, వివేకవంతమైన పాలన అందించే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యేల నియోజక వర్గాలలో మంత్రులతో సహాయ ఎవరు కూడా జోక్యం కలిగించుకోకుండా, పాలన, అభివృద్ధి,, సంక్షేమం లాంటి అన్నీ పనులను పర్యవేక్షించే, సమీక్షించే బాధ్యత స్థానిక శాసన సభ్యులకే అప్పగించారు.

గత పదేళ్ళలో చాలా నియోజకవర్గాలలో ఒకరే శాసన సభ్యులుగా ఉన్నారు. లేదా ఓడిపోయిన చోట, ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కాదని పరోక్షంగా అధికారాలు అన్నీ పార్టీ ఇంచారగులుగా ఉన్న ఓడిపోవయిన ఎమ్మెల్యే అభ్యర్థికే అప్పగించారు. కలెక్టర్, ఎస్పీ స్థాయి నుండి కానిస్టేబుల్, క్లార్క్ స్థాయి ఉద్యోగి కూడా ఎమ్మెల్యే లేదా, పార్టీ ఇంచర్చ్ అయిన ఓడిపోయిన అభ్యర్థి కనుసన్నల్లోనే మెదళాలని మౌఖిక ఉత్తర్వులు ఉన్నట్లు అందరూ చెప్పుకొన్నారు. డానికి తగ్గట్లుగానే ప్రతిపక్షంలో ఉన్న శాసన సభ్యులకు కనీస ప్రోటో కాల కూడా లేకుండా అన్నీ తామే అయి చూసుకొన్న శాసన సభ్యులకు, ఓడిపోయిన వారికి, ఇప్పుడ అవే అధికారాలు భస్మాసుర హస్తామలా ఎన్నికల్లో వెంటాడుతున్నాయి.

అధికారంతో, తాము ఆనాడు నిర్లక్ష్యం చేసిన గ్రామస్థాయి కార్యకర్తలే ఈ రోజు పార్టీ విజయానికి గుడిబందలై కూర్చున్నారు. గ్రామాలలో సర్పంచ్, వారడ మెంబర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ లాంటి వారిని కూడా పట్టించుకోకుండా, మోరీ నుండి ఘోరీ వరకు అన్నీ తమ కనుసన్నల వన్నె చేసిన శాసన సభ్యులు ఈ ఎన్నికల్లో ఏటికెదురీదుతున్నారు. పార్టీ పట్ల చిత్తశుద్దీతో, నిబద్ధతతో ఉన్న గ్రామ స్థాయి కార్యకర్త కూడా మళ్ళీ అదే వ్యక్తికి పార్టీ సీటు ఇవ్వడంతో నెరుమేడపలేకపోతున్నారు. నాయకునిగా గ్రామాలలో ఏమాత్రం గౌరవం, విలువ దక్కించుకోలేని నాయకులు, కార్యకర్తలు అభ్యర్థికి అనుకూలంగా ప్రచారం చేయడానికి ముందుకు రావడం లేదు.

వివధ నియోజకవర్గాలలో జరిగిన, జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాల తీరు చూస్తుంటే, ఆయా శాసన సభ్యులా పట్ల కార్యకర్తల్లో అంతర్లీనంగా నిబిడీ ఉన్న అసంతృప్తి పెల్లుబికి వస్తున్నట్లు కనబడుతుంది. పార్టీ ఆధినేతకు ఎదురు చెప్పలేని విధేయత, తమ ఆత్మగౌరవాన్ని అమ్ముకోలేని నిస్సహాయతల మధ్య పార్టీ క్యాడర్ కొట్టుమిట్టాడుతున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. చాలా చోట్ల కింది స్థాయి కార్యకర్తల ఆవేదనను పార్టీ పరిశీలకులు అర్థం చేసుకొన్నా, వారు కూడా ఏమి చేయలేని దుస్థితిలోనే ఉన్నట్లు చెప్పుకొంటున్నారు.

పార్టీ టిక్కట్టును ఆశించకుండా గత ఏళ్లుగా తెలంగాణ వాదానికి కట్టుబడి పార్టీలో ఉంటున్నవారు, ఉద్యమకాలం నుండి పార్టీలో లేకున్నా, పార్టీకి అనుబంధంగా, పార్టీ గెలుపు కొరకు కృషిచేసిన అనేక మందిని, శాసన సభ్యులు అధికార మదంతో ప్రక్కన పెట్టి కాంట్రాక్టర్లకు, బ్రోకర్లకు ప్రాధాన్యత ఇస్తూ, సంపాధనే ప్రధానంగా భావించిన నాయకులు ఇప్పుడు అందరి విమర్శలు ఎదుర్కొంటున్నారు.

మేధావులు, ప్రజా సంఘాల వారు ఎంతో మంది తెలంగాణ వాదంతో దశాబ్దాల తరబడి ఎన్నో కష్ట నష్టాలకు ఎదురొడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పోలీసు కేసులకు భయపడకుండా, స్వంత ఖర్చులతో, తెలంగాణ నజ నెత్తికెట్టుకొని, తెరాస పార్టీ కి ఉనికి లేని చోట కూడా ఉద్యమాన్ని నిరంతరం నిర్వహించిన వారికి ఈ రోజు జజపార్టీలో చోటు లేదు. పార్టీ ఆదరణ అటు ప్రక్కన పెడితే, స్థానిక కార్యక్రమాలలో కనీస మర్యాదగా చోటు ఇచ్చే పరిస్థితి లేకపోవడం స్థానికంగా చర్చకు వస్తుంది.

కాంగ్రెస్, టిడిపి ల హయాంలో అధికార బ్రోకర్లు, కాంట్రాక్టర్లదే రాజ్యంగా రాజకీయాలు వెలగబెట్టిన నాయకులే మళ్ళీ ఉద్యమ తరువాత భారాస లో చేరి, నిజమైన ఉద్యమ కారులను, మేధావులను, ప్రజా సంఘాల నాయకులను అంగదొక్కుతున్నారు. రాజకీయాలలో ప్రజా సంఘాల, మేధావుల పాత్ర ఉన్నపుడే ధన ప్రభావం తగ్గుతుంది. రాజకీయాలు అన్నీ ధనం, భూ ఖబజాలు, పైరవీలతో కొనసాగినన్నాళ్ళు, ప్రజాస్వామ్య మనుగడ కష్ట సాధ్యమౌతుంది.

నేడు ఎన్నికల్లో జపవతి చేస్తున్న నాయకులలో 90 శాతానికిపైగా ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని అణగదొక్కడానికి ప్రయత్నిస్తూ, అప్పటి టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వం తొత్తులుగా ఉన్నవారే అనడంలో అతిశయోక్తి లేకపోవచ్చు. ఉద్యమకాలంలో రాజీనామా చేయమని ప్రజల నుండి ఒత్తడి వచ్చినా, పట్టించుకోకుండా, తప్పించుక తిరిగిన నాయకులే అందలం ఎక్కారు. ఈ ధోరణి యువతలో తప్పుడు సంకేతాలు పంపడమే కాకుండా, అవినీతి, అక్రమ మార్గాలలో ధన సంపాదహించిన తరువాత, రాజకీయాధికారం పొందవచ్చనే ఆలోచనకు ఇప్పటి నాయకుల తీరు తోడ్పడుతుంది.

సమాజాన్ని ఉన్నత ఆదర్శల వైపు నడిపించాల్సిన నాయాకులే రోజుకో అబద్దపు మాటలతో జనాలను నమ్మిస్తూ, ఎన్నికల సమయంలో భావోద్రేకాలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని చేస్తున్న ప్రయత్నాలతో యువత రాజకీయాలపట్ల విముఖత పెంచుకొనేలా చేస్తుంది. గత రెండు మూడు దశాబ్దాల రాజకీయ చరిత్ర చూస్తే సచ్ఛిలత కలిగిన యువత రాజకీయాలలోకి రావడం చాలా వరకు తగ్గింది. అందరూ లపెన్ వర్గాలకు చెందినవారు, భూకబ్జాదారులు, గూండాలు, రౌడీ షీటర్లు, హత్యా,అత్యాచార నేర చరిత్ర కల నాయకుల సంఖ్య పెరిగిపోతుంది.

. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉన్న వారంతా 45-65 సంవత్సరాల వయసు గల వారే. 20 నుండి 30 మధ్య ఉన్న యువత ను ఈ సమాజం అమెరికా డాలర్ల సంపపాదన అనే సుడిగుండంలో వేసి, కార్పొరేట్ విద్యాలయాలు అనే బందీఖానాలో బండించారు. సమాజం అంటే సరియైన అవగాన లేక, విద్యాలయాలు అనే జైళ్ళలో ఒత్తడి తట్టుకోలేక, తమ ముందు తరమా చేసిన త్యాగాలకు అర్థం ఏమిటో తెలుసుకోలేక, తాము ఏమౌతామో అన్న భాధ్యతో మదన పడుతూ, మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటు పడిపోతున్నారు. ఇదంతా నేటి రాజకీయాల ప్రభావమే. సమాజయంలో తమకంటూ ఒక స్థానం ఉంటుందని భావించే యువతను ప్రక్కదార్లు పట్టించి, అధికార మదంతో వ్యవహరించే నాయకులే రాజ్యామెళుతుంటే, అది ఏ పార్టీ అయితే మాత్రం ఏమిటి నే ప్రశంకు జవాబు లేదు. రాజకీయాలలోకి రావాలంటే డబ్బు బాగా సంపాదించాలి. అది అక్రమమైనా, సక్రమమైనా ఫర్వాలేదు. డబ్బునటే అన్నీ చేయవచ్చు. అందరినీ గెలుచుకోవచ్చు అనే తప్పుడు భావన నేటి యువతలో రావడానికీ రాజ్యాధికారం సంపాదహించిన వర్గాలే కారణం.

నేటి యువతారాన్ని, రేపటి నవతారాన్ని దృష్టిలో పెట్టుకొని, కొత్త రాజకీయ వ్యవస్థను సృష్టించడానికి, నేటి ఆవినీతిమయమైన రాజ్యాధికార ఆకాంక్షను యువత మాదిలోకి రాకుండా చేయాలసిన బాధ్యత మధ్యతరం వారిదే. మంచి-చెదుల మధ్య తారతమ్యాన్ని ఎరిగిన మద్యతరం మళ్ళీ ఈ సమాజాన్ని ముందుకు తీసుకపోవడానికి మరో సామాజిక ఉద్యమాన్ని నడపడానికి నడుమ కట్టాలి. జాతి, కుల, మత, ధర్మం లాంటి భావాలతో విడిపోయిన ఈ సమాజాన్ని చైతన్యవంతమైన ప్రవాహంలా, అన్నీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు తీసుకెళ్ళాల్సిన సమయమిది.

# కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్**



**కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈరోజు నియోజకవర్గ కేంద్రం అయినటువంటి కోరుట్ల పట్టణంలోని తన స్వగృహం జువాడి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కోరుట్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మేడిగడ్డ బారేజ్ లో సబ్ కాంట్రాక్టర్ గా పనిచేసి నాసిరకం నిర్మాణాలు చేశాడని ఇందులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడని జువ్వాడి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతితో కూడి లోపాలతో నిర్మాణం చేశారని ఇది ప్రభుత్వ కనుసన్నల్లో జరిగిందన్నారు. మేడిగడ్డ ప్రాంతంలో బ్యారేజ్ నిర్మించడానికి అనువైనస్థలమే లేదని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి కానీ, ఇతర మంత్రులు కానీ ఏ విధమైన ప్రకటన చేయక పోవడం బిఆరేస్ ప్రభుత్వం నిర్లక్ష్యధోరణికి నిదర్శనం అని అలాగే కోరుట్ల నియోజకవర్గం గుండా ఎస్సారెస్పీ ప్రధాన కాల్వ కాకతీయ కెనాల్ వెళ్తున్నది అని కోరుట్ల నియోజకవర్గంకు కూడా ఈ ప్రాజెక్టు లో పలవల్ల నష్టం జరిగింది అని కావున స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గం ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పాలని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం 2023-24 సీజన్లో ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



**జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై తీసుకోవాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య సంబంధిత సిబ్బందికి శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... వానాకాలం- 2023-24, సీజన్లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం జిల్లాలో 2, లక్షల 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందని,వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన పిదప రైతులకు టోకెన్లు ఇవ్వడం జరుగుతుందని, దాని ప్రకారమే కొనుగోళ్లు నిర్వహించాలని, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, అనువైన ప్రదేశాన్ని కొనుగోలు కేంద్రాలకు ఎంపిక చేసుకోవాలని, కొనుగోలు కేంద్రంలో మౌలిక వసతులు టాయిలెట్స్, త్రాగునీరు, విద్యుత్, కావలసిన ఐరిష్, ఎలక్ట్రానిక్ యంత్రాలు తదితర సౌకర్యాలు, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో నిబంధనల ప్రకారం మ్యాచ్చర్, చూసి తీసుకురావాలని రైతులను కోరారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు (రైతుల) ఓపిఎంఎస్ విధానంలో వెంటనే నమోదు చేయాలని, తద్వారా త్వరగా రైతులకు డబ్బులు చెల్లింపులు జరుగుతాయని సంబంధిత అధికారులకు సూచించారు. కేంద్రాల నిర్వహణలో బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని, కొనుగోళ్లలో ఏదైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన, వారి పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వ్యవసాయ, పౌరసరఫరాలు, ఐకెపి, మార్కెటింగ్ సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో కేంద్రాల ఏర్పాటు పర్యవేక్షించాలని ఆదేశించారు. కొనుగోలు చేసే ధాన్యాన్ని తరలించడానికి హమాలీలు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్, లో హెల్ప్ లైన్ నెంబర్ ను 6303928718 ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం సిబ్బంది అందుబాటులో ఉంటారని ధాన్యం కొనుగోలు తరలింపులలో ఏదైనా సమస్యలు ఉన్న ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు, జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఒకటి రెండు రోజుల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డీఎస్ఓ రోజా రాణి, డిఎం ప్రసాద్, డిఎంఓ నరేందర్ రెడ్డి, ఏపిడి నూరుద్దీన్, రైస్ మిల్లర్లు, మహిళా సంఘాల ప్రతినిధుల, డిపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన



**నర్మేట్ట అక్టోబర్ 25 (ప్రజామంటలు):** సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి జనహృదయ నేత జనగామ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోసం డోరు టు డోరు కార్యక్రమంలో బాగంగా గండిరామారంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. ప్రచారం చేసిన కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యదర్శి గంగం నర్సింహ్మా రెడ్డి, ఓబీసీ సేల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి భుక్యా జయరాం నాయక్, మాజీ జెడ్పీటీసీ గాదె మోహన్ రెడ్డి, కిషన్ సేల్ మండల అధ్యక్షుడు చేవుల పర్శారాములు, డిసిసి డైరెక్టర్ కూకట్లా చంద్రమౌళి, ఓబీసీ మండల అధ్యక్షుడు బండి అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వాడపల్లి రాజు, బుస్స అంజయ్య, చిక్కుడు రమేష్,గద్దల రమేష్, కుమార్, రవి, సల్మాన్, జల అంజయ్య, వడ్లూరి నిఖిల్, అకునూరి రమేష్, గద్దల ఏసోబ్, వలాబోజు శ్రీనివాస్, తేజవత్ మోహన్ నాయక్, భానోత్ సురేష్, మాజీ ఎంపీటీసీ బైరగోని సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ఎస్సీ సేల్ జిల్లా నాయకులు బాలనర్సు, బైరగోని లక్ష్మయ్య, జడల రమేష్ పర్శారాములు, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంగం సతీష్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి (మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు) తండ్రి గంగం రామ్ రెడ్డి బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సతీష్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంటా రైతు బందు సమితి జిల్లా అధ్యక్షులు ఈర్రి రమణరెడ్డి, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణం రాజు, పిఎస్ సి ఎస్ చైర్మన్ పూర్ణ చందర్, మండల రైతు కోర్డినేటర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పందిపల్లి సిద్దిరామ్ రెడ్డి, కొండి వెంకట్ రెడ్డి, బాలరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



జనగామలో ఎస్సీ సేవా సమితి వ్యవస్థాపకుడు జివిల్లికపల్లి క్రాంతికుమార్ తనయుడు విహాన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్న జనగామ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి, ఆశీర్వదించిన స్నేహితులు, బంధుమిత్రులు, కుమ్మరి సంఘం నాయకులు



మోరపల్లి గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగలో పాల్గొన్న మహిళలు ..

## హరిహర సన్నిధిలో వైభవంగా ఏకాదశి వేడుకలు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**



**జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో, ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి పర్వ దిన వేడుకలను బుధవారం సాంప్రదాయ రీతిలో వైభవంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాలనుండి, ఆర్టీసీ బస్సు లలో, ప్రైవేటు వాహనాలలో ఉదయాత్పూర్వం నుండి ఏతెంచిన భక్తులు, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, గోదావరి మాతను పూజించి, మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం దైవ దర్శనార్థం దేవాలయాల వద్ద వేచి ఉన్నారు. పర్వదిన సందర్భంగా దేవస్థానం ఏసీ ఈఓ సంకటాల శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, రామయ్య నేతృత్వంలోని పునరుద్ధరణ కమిటీ పర్యవేక్షణలో, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సి. అ. శ్రీనివాస్ అలువాల ద్వారా, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఆర్చక పురోహి తులు బొజ్జా సంతోష శర్మ, సంపత్ కుమార శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, రాజగోపాల శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివా సాచార్య, వివిధ ఆలయాల అర్చకులు విధివిధాన వేదోక్త, పంచోపనిషత్ యుక్త ప్రత్యేక పర్వ దిన పూజలు, నిత్య కళ్యాణాదులను నిర్వహించారు. ప్రధానంగా ప్రధానాలయాలలో ఏకాదశి పర్వదినాన మహా క్షీరాభిషేకాది కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో కన్నుల పండువగా నిర్వహించారు. పండితులు, అర్చకులు, సిబ్బంది కార్యక్రమాలను పర్యవేక్షించి, భక్తులకు వలసిన ఏర్పాట్లు గావించారు. భక్తులు ఏకాదశి సందర్భ ప్రత్యేక పూజాదికాలలో పాల్గొన్నారు.

**భక్తి శ్రద్ధలతో గోదావరి స్నానాలు:**

ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి సందర్భంగా అశేష భక్తులు తరలి వచ్చారు. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశులలో "పాశాంకుశై ఏకాదశి"గా పేరెన్నికగన్న ఈరోజు యమ పాశానికి అంకుశంగా పని చేసే ఏకాదశిగా భావించబడుతూ, మదన ద్వాదశి వ్రతానికి తొలి దినమై, పుణ్య కాలమని భావించే భక్తులు సూర్యోదయానికి పూర్వమే స్నానాదులు ఆచరించి, దానాదులు చేయాలనే సంకల్పంతో సుదూర ప్రాంతాల నుండి ఉదయాత్పూర్వమే క్షేత్రానికి చేరుకున్నారు. దక్షిణాభిముఖంగా ప్రవ హిస్తూ విశేష మహిమాన్వి తయైన గోదావరిలో భక్తులు, యాత్రికులు, స్థానికులు, ఉషకాల సమయంలో పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు. భక్తులు దాన ధర్మాలను ఆచరించారు. గోదావరి పురోహితులచే అర్ఘ్య ప్రదాన, సంకల్పాదులను చెప్పించుకుని, గోదావరి మాతను అర్చించారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో దేవస్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, స్థానిక మూల విరాట్టులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణు గోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాంజనేయ, శ్రీరామ, శ్రీరామలింగేశ్వరాది ఆలయాలలో ప్రత్యేక ప్రాతః కాల అర్చనలు, పూజలు, అభిషేకాలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు దైవ దర్శ నాలు చేసుకున్నారు.

## పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు

**పథకాలను ప్రజలకు వివరించాలి**

**చేర్యాల, కొమురవెల్లి మండల ముఖ్య నాయకులతో సమావేశం**

**జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలే పట్టుగొమ్మలని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని సిద్దిపేట రోడ్డు వైపు ఉన్న ఉషోదయ ఫంక్షన్ హాల్లో చేర్యాల, కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. బీఆర్ఎస్ సర్కారు చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు.

## బమ్మెర పోతన గ్రామ గ్రంథాలయం తృతీయ వార్షికోత్సవం



**పాలకుర్తి అక్టోబర్ 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో బమ్మెర పోతన గ్రామ గ్రంథాలయం తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని పోతన గ్రంథాలయంలో పోతన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి గ్రంధ పాలకుడు దేవసాని ఉపేందర్, పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాల వంటివని, విద్యార్థినీ విద్యార్థులు గ్రామ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని, సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదగాలని, జ్ఞానం ఒక్కటే చిరకాల ఉంటుందన్నారు. గ్రంధాలయ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంగ సురేష్, మిట్టపల్లి వీరభద్రయ్య, మహంకాళి బిక్షపతి, పెంతల సురేష్, పెంతల సందీప్, జిట్టబోయిన బంటి పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన అర్వపల్లి గ్రామ పలు పార్టీల కార్యకర్తలు



**సారంగపూర్ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** మండల అర్వపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు సాంబరి మల్లేష్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ కు చెందిన పలువు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరేగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం మరియు మండల బీజేపీ ఉపాధ్యక్షుడు గొల్లపెల్లి తిరుపతి పాల్గొన్నారు.



బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామ సర్పంచ్ గంగం సతీష్ రెడ్డి తండ్రి గంగం రాంరెడ్డి పరమపదించగా పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

## కాటారంలో పలు ఇండ్లలో చోరీ



**కాటారం అక్టోబర్ 25 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో పలు ఇండ్లలో చోరీకి పాల్పడ్డ దొంగలు భారీగా బంగారు ఆభరణాలు మాయం చేశారు. వివరాల్లోకి వెళ్తే కాటారం పెట్రోల్ బంక్ ముందు గల్లీలో సంతోషం శ్రీనివాస్ రెడ్డి ఇంటి సమీపంలో ఘటన ప్రభుత్వ ఉపాధ్యాయులు రేపల వేణుగోపాల్ అంగన్వాడీ టీచర్ శ్రీ లలితా రెడ్డి ఇంట్లో చోరీ అయినట్లు సంఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు అనంతరం మాట్లాడుతూ... రెండు ఇండ్లలో సుమారు 10 తులాల మేర బంగారు ఆభరణాలు పోయినట్లు బాధితులు చెప్పడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

prajamantalau daily pages (26-10)_times of varha main (13-2).qxd 10/26/2023 4:23 AM Page 5



# ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కావాలి

**జెడ్పీటీసీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గీకురు రవీందర్**





**చిగురుమామిడి అక్టోబర్ 25 (ప్రజామంటలు):** కరీంనగర్ ముదిరాజ్ మహాసభ నగర జెఎసి సమావేశం కరీంనగర్ పెద్దమ్మ గుడి, భగత్ నగర్ లో ఏర్పాటు చేయనైనది. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 7సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశానికి ముదిరాజ్ మహాసభ నగర అధ్యక్షులు, భగత్ నగర్ సంఘ అధ్యక్షులు కొలకాని నర్సయ్య ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి, జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ముదిరాజులు రాజకీయ ప్రాతినిధ్యం కొరకు పోరాడాలని పిలుపు నిచ్చారు. నగర సంఘాలన్నీ ఐక్యతతో ఉండాలని, రాజకీయంగా సంఘాలన్నీ ఏక తాటిపై ఉండాలన్నారు. రాజకీయాలలో విజ్ఞత, విచక్షణతో, ముందు చూపుతో సాగాలన్నారు. గత నగర కార్పొరేషన్ ఎన్నికల్లో మన మధ్య అనఖ్యత వల్ల ఎక్కువ స్థానాల్లో పోటీ చేయలేక పోయామన్నారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్ కుల సంఘాన్ని పార్టీల పేరుతో విడదీసి మనలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటూన్నార న్నారు. పార్టీ ఏదైనా వ్యక్తిగత అవసరాల కన్న జాతి ప్రయోజనాలు, సంఘ అభివృద్ధి ప్రధానమన్నారు. మనకున్న జనాభా ప్రకారం రాజకీయాలను శాసించే స్థాయిలో ఉండాలని, ప్రజా ప్రాతినిధ్యం కోసం రాజకీయ ఐక్యతతో ముందుకు పోవాలన్నారు. నగరంలోని సంఘాలన్నీ ఏకతాటిపై, ఒకే నిర్ణయంపై ఉండాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పండుగ నాగరాజు, అధ్యయన వేదిక కమిటీ అధ్యక్షులు బండారి భూమేష్, నగర జేఏసీ యువత అధ్యక్షులు పిట్టల సంతోష్, రామచంద్రపురం, హౌసింగ్ బోర్డ్ రాంనగర్, విద్యానగర్, సుభాష్ నగర్ సంఘాల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, బండారి నరేందర్, తిప్పరవెన లక్ష్మణ్, కంకటి రాజారాం, భాషవేణి భాను, కార్యదర్శులు అరిగెల రాజయ్య, బరిగెల తిరుపతి, చొప్పరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో గల్ఫ్ సంఘాల నాయకులు

**ఆరు అసెంబ్లీ స్థానాల్లో పోటీ గల్ఫ్ ఉద్యమ వేదిక స్పష్టీకరణ**




**కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** సిరిసిల్ల, వేములవాడ, కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, నిర్మల్ ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో నిలుపుతున్నట్లు గల్ఫ్ కార్మికులు బీడి కార్మికులు తమ వెంటే ఉన్నారని గల్ఫ్ కార్మికుల ఉద్యమ వేదిక నాయకులు బుధవారం కోరుట్ల లోని ఒక హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు. వక్తలు మాట్లాడుతూ.... గల్ఫ్ కార్మికుల డిమాండ్ల సాధన లక్ష్యంగా ఎన్నికలు ఎత్తుగడగా తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. రైతులు, బీడీ కార్మికులను కలుపుకొని ముందుకు వెళతామని ఈ పోటీ చేసే ఐదు నియోజకవర్గాలలో గెలిచి గల్ఫ్ కార్మికుల కష్టాలతో పాటు బీడీ కార్మికుల సమస్యలు తీరుస్తామని స్పష్టం చేశారు. గల్ఫ్ కార్మిక ఉద్యమ నాయకులు గుగ్గిల్ల రవిగౌడ్, చెన్నమనేని శ్రీనివాస్ రావు (సిఎస్ఆర్), మంద భీంరెడ్డి, బూత్కూరి కాంత, పెనుకుల అశోక్, సంగెం మోహన్ రెడ్డి, బైరి రవి, కారం మారుతి, బీడీ కార్మిక నాయకులు రాపెల్లి శ్రీనివాస్, చెన్న విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో జిల్లా ఎస్పీ శసన్ ప్రీత్ సింగ్ సమావేశం



**జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా రెండు బిఎస్ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లా కి రావడం జరిగింది. ఈ సందర్బంగా కేంద్ర బలగాల అధికారులతొ ఎన్నికల సమయ%శీ% లో నిర్వహించాల్సిన విధుల పై జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.... రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు, ఎన్నికల తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. త్వరలో మరో ఆరు కంపెనీల కేంద్రం సాయుధ బలగాలు జిల్లాకు రావడం జరుగుతుందని వీరిని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో, రూట్ బందోబస్త్, మరియు మరియు కీలకమైన పాయింట్ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుంది అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే చెక్ పోస్ట్ దగ్గర పటిష్ట నిగా ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కేంద్ర బలగ లు ఉండడానికి సరైన వసతి ఏర్పాట్లు చేయాలని, వారితో కలిసి పనిచేయాలని లను డిఎస్పీ లు ను ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావ్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు దిపకార్, సునీల్ కుమార్, డిఎస్పీలు రవీంద్ర కుమార్ వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.బి. ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావు, ఆర్.ఐ. జానీమియా పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ ఎలక్షన్స్ కొరకే ఫ్లాగ్ మార్చ్

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి**

**మరో ఆరు కంపెనీల కేంద్రం సాయుధ బలగాలు జిల్లాకు రాక**

**జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**





**జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు జిల్లా కేంద్రంలో 300 మంది జిల్లా పోలీస్, కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ వంటి కవాతును జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు జెండా ఊపి ప్రారంబించారు. ఈ యొక్క ఫ్లాగ్ మార్చ్ ఓల్డ్ బస్టాండ్ తహసిల్ చౌరస్తా, టవర్ సర్కిల్, తీన్ ఖని, కిలగడ్డ ,గంజ్ రోడ్డ్ ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో స్వేచ్ఛాయుత గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్పీ గారు అన్నారు. ఈ యొక్క ఫ్లాగ్ మార్చని జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పట్టణాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా రెండు బిఎస్ఎఫ్ కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లా కి రావడం జరిగింది అనీ త్వరలో మరో ఆరు కంపెనీల కేంద్రం సాయుధ బలగాలు జిల్లాకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీం రావ్, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్లు దిపకార్, సునీల్ కుమార్, డిఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, ఇన్స్పెక్టర్లు నటేశ్, కోటేశ్వర్ , రమణమూర్తి, ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ లు వేణు, రామకృష్ణ, జనిమియా మరియు ఎస్.ఐ. లు పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజ్‌కు ఆరుగురు సభ్యులతో చేరుకున్న కేంద్ర బృందం



**మహాదేవపూర్ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ కి ఢిల్లీ నుండి బయలుదేరిన జల వనరుల సంఘం చైర్మన్ అనిల్ జై తన బృందంతో కలిసి మేడిగడ్డకు చేరుకున్నారు మొదటగా ఎల్ అండ్ టి అధికారులతో మధ్యాహ్నం సుమారు 12 గంటలకు భేటీ అయ్యారు బ్యారేజీ కి సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు అనంతరం 12 గంటల 30 నిమిషాలకు కేంద్ర జల సంఘ చైర్మన్ అనిల్ జై నేతృత్వంలో ఆరుగురు సభ్యుల బృందం మేడిగడ్డ మ్యారేజ్ కి చేరుకుని క్షేత్రస్థాయిలో సుమారు రెండు గంటలపాటు బ్యారేజీని పరిశీలించారు నిచ్చెన సహాయంతో బ్యారేజ్ కింద భాగంలోకి వెళ్లి పిల్లర్ కుంగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు పిల్లర్ ఎంత మేరకు డ్యామేజ్ అయ్యాయో కొలతలు నిర్వహించి నివేదిక తయారు చేశారు. 20వ పిల్లర్ కుంగిన ప్రదేశాన్ని గేటు బాగాన బీటలు బారిన ప్రదేశాన్ని మిగతా పిల్లర్లు ఎలా ఉన్నాయో క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం నివేదిక సిద్ధం చేసుకుని కేంద్ర జలశక్తి శాఖకు నివేదిక ఇచ్చేందుకు తిరిగి బయలుదేరారు కొంతమంది అధికారులు వివరణ అడిగి ఎందుకు ప్రయత్నించగా మేము కేంద్రానికి నివేదిక ఇచ్చేవరకు ఎవరికి సమాధానం చెప్పే అవసరం లేదని వెళ్ళిపోయారు. మొత్తానికి అయితే బ్యారేజీ దగ్గర 144 సెక్షన్ కొనసాగుతుండడంతో రాజకీయ నాయకులను గాని, మీడియాను గాని అనుమతించడం లేదు.


# టిజిపిఏ కుటుంబానికి బరోస

**టీజీపీఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాలా ప్రభాకర్**



**జమ్మికుంట అక్టోబర్ 25 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన టి జి పి ఏ సెక్యూరిటీ ఫోర్స్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసారపు సదానందం నాయనమ్మ కీ.శే. ఎల్లమ్మ చిత్ర పటానికి టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్ మాట్లాడుతూ టీజిపిఏ తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతుంది అని నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల, కూలీల తల్లిదండ్రులు వారి పిల్లలను గురుకుల పాఠశాలలో చదివిస్తూ ఉంటారు. అలాంటి కుటుంబాల్లో వారి పెద్ద దిక్కును కోల్పోవటం ద్వారా ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకుంటాయి కనుక అలాంటి కుటుంబాలను ఆదుకునేందుకు తల్లిదండ్రుల సంఘం తరుపున చిన్న సహాయంతో ఆదుకుంటూ ముందుకు నడిపించడానికి రాష్ట్ర అధ్యక్షులు ప్రభు కృషి చేస్తారని తెలియజేశారు.ఇతర పాఠశాలల తల్లిదండ్రులు టిజిపిఏ అనుబంధంగా పనిచేస్తూ పరస్పర సహకారం అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్, జిల్లా అధ్యక్షులు జీడి వెంకట స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంగుపట్ల మల్లేష్, సదానందం కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన యువ జర్నలిస్ట్ సైదు గంగాధర్



**కోరుట్ల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** కరీంనగర్ మురుగన్ ప్రైవేట్ హాస్పిటల్లో ఎంద్రకాయలు గంగు రక్తం తక్కువగా ఉందని ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలని నిర్వాహకులను సంప్రదించడంతో వెంటనే స్పందించిన ఓ పాజిటివ్ బ్లడ్ డోనర్ సైదు గంగాధర్ ఎంద్రకాయల గంగు తో మాట్లాడి హాస్పటల్ ఓ పాజిటివ్ బ్లడ్ ఇచ్చి ప్రాణాపాయ స్థితి నుండి ఆదుకు న్నాడు. ఈ సందర్భంగా రక్త దాత సైదు గంగాధర్ మాట్లాడుతూ.... అత్యవసర సమయాల్లో రక్తదానం చేయడం మన బాధ్యత, కర్తవ్యం అని రక్తదానం చేయడం వలన మరొకరికి కాపాడిన వారిమవుతామని రక్తదానం చేసి ఒకరి ప్రాణాలు కాపాడడం మానవులకే సాధ్యమని రక్తం మరెక్కడ బయట కొనుక్కునే వస్తువు కాదని అందువల్లే నాలుగవసారి రక్తదానం చేస్తున్నట్లు వెల్లడించారు. రక్త దాత గంగాధర్ ను పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష కాంగ్రెస్‌తోనే సాధ్యం



**అవసరమైతే వీఆర్.. వీఆరి వ్యవస్థ పునరుద్ధరిస్తాం**

**వీఆర్వో, వీఆర్ఎల రద్దుతో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలను తిరిగి భర్తీ చేస్తాం**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధరణీ సమస్యలు పరిష్కరం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ధరణిని సమీక్షించి అవసరమైతే నూతన విధానం రూపొందిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తుందని హరీశ్ రావు అనడం హాస్యాస్పదమని, పటేల్, పట్వారీ వ్యవస్థ ఎప్పుడు రద్దు అయిందో హరీశ్ రావుకు తెలుసా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఎమ్మెల్యే కాకముందు ఎన్.టి. రామారావు పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ వీఆర్ ఓ, వీఆర్ఎ వ్యవస్థను రద్దు చేయడం తో గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వ్యవస్థ లేకుండా పోయింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నివేదికలు ఇచ్చే వారు కరువయ్యారు. వీఆర్ఓ, వీఆర్ఎ వ్యవస్థను ఎందుకు రద్దు చేశారో, సీఎం కేసీఆర్ కె తెలియదని ఎద్దేవా చేశారు. వీఆర్ఓ, వీఆర్ ఓ ల వద్ద మాత్రమే అవినీతి ఉందా ప్రభుత్వం పారదర్శకంగా నడుస్తుందా స్వచ్ఛమైన పాలన సాగుతుందా అని ప్రశ్నించారు. వీఆర్ ఓ, వీఆర్ఎలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారు. వీఆర్ఓ, వీఆర్ఎలు ప్రభుత్వ ప్రతినిధిగా ఉండేవారు. ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించారు. ధరణితో సమస్యలు పరిష్కారం కావడం కాదు. అసలు సమస్యలే ధరణితో పుట్టకొచ్చాయి. గ్రామాల్లో సమస్య ఉత్పన్నమైతే ఉన్నతాధికారికి పిర్యాదు చేసి, పరిష్కరించుకునే వారు. జిల్లాలో అప్పిలేట్ వ్యవస్థను తొలగించి, భూ సమస్యలు ఉంటే కోర్టుకు వెళ్లమనడం సమంజసమేనా అని నిలదీశారు. ధరణితో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. అసలు ధరణితోనే సమస్యలు పుట్టుకొచ్చాయి. రాష్ట్రంలో లక్షలాది ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. ఏ భూమి ఎవరి పేరు మీద ఉందో తెలియడం లేదు. కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న వారి పేరు లేదు.. రిజిస్ట్రేషన్ పూర్తికాగానే పట్టా వస్తుందని అంటున్నారు. హస్నాబాద్ వద్ద భూమి కొనుగోలు చేసిన ఎమ్మెల్సీ కవితకే పట్టాదారు పాసుపుస్తకం జారీ కాలేదని, ధరణి పనితీరుకు ఇది నిదర్శనమన్నారు. ఫిర్యాదుదారు వాదనను వినకుండానే తిరస్కరిస్తున్నారు. ఎందుకు తిరస్కరిస్తున్నారో ఎవరికి తెలియదు. ఎందుకు తిరస్కరిస్తున్నారో తెలియజేయాల్సిన బాధ్యత లేదా.. రాష్ట్రంలో లక్షలాది ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయి. గతంలో సాగు చేసుకుంటున్న వారి పేరు రికార్డుల్లో నమోదు చేసేవారు. ప్రస్తుతం కేవలం ధరణిలో పట్టాదారు పేరున్న వారిదే భూమి అంటున్నారు. సాగు కాలం తొలగించిన ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదు.. కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే. ధరణిపై విశ్వాసం ఉంటే ఎన్నికల్లో ధరణి అంశంపై ఎన్నికల్లో పోటీకి వెళ్లాలని సవాలు విసిరారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో పట్టా మార్పిడి అమలు చేసిన విధానం అమలు చేస్తూ, ప్రస్తుతం పట్టా మార్పిడికి వసూలు చేస్తున్న రూ. 2500 రద్దు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన నివేదికలు ఇచ్చేందుకు వ్యవస్థ అవసరం ఉంది. అవసరమైతే వీఅర్ఎఓ, వీఆర్ఎ వ్యవస్థలను పునరుద్ధరిస్తాం. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంది. ఉద్యోగాలు సృష్టించుకునేందుకా కొలువులకు కోత పెట్టేందుకా వీఆరి, వీఆర్వే వ్యవస్థలను రద్దు చేసి, ఇతర శాఖల్లో భర్తీ చేయడంతో 30వేల ఉద్యోగాలను నిరుద్యోగ యువత కోల్పుతున్నారు. ఇందుకేనా తెలంగాణ సాధించుకున్నది అని నిలదీశారు. వీఆరోఓ, వీఆర్ ఏ వ్యవస్థ రద్దుతో 30వేల నిరుద్యోగ యువత ఉద్యోగాలను కొల్లగొట్టింది కేసీఆర్.. రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు నాలుగు నెలల్లో ధరణి అవకతవకలు సరిచేస్తాం. ధరణి సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం. ధరణిలో లోపాలను సవరించేందుకు నాలుగు నెలల్లో ప్రతి జిల్లాలో రెవెన్యూ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం. 30 వేల ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు తిరిగి పోస్టులు భర్తీ చేస్తాం. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఆకాంక్ష కాంగ్రెస్లోనే సాధ్యమనీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

prajamantalau daily pages (26-10)_times of varha main (13-2).qxd 10/26/2023 4:23 AM Page 6



## బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన మోతే గ్రామ యువకులు



**జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజా మంటలు):** జగిత్యాల అర్బన్ మండల మోతే గ్రామానికి చెందిన 60 మంది యువకులు మోతే బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో బి అర్ ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్,మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రావు, సర్పంచ్ స్వప్న రాజేశ్వర రెడ్డి, రైతు బందు సమితి కన్వీనర్ జుంబర్తి శంకర్, ఉప సర్పంచ్ వెంకటేష్, యూత్ మండల అధ్యక్షులు శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు లోకిని చంద్ర మౌళి,మండల పార్టీ ఉప అధ్యక్షులు తుమ్మ గంగాధర్, గంగ మల్లయ్య, పిట్ట గంగాధర్, భూమయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తు, నాయకులు దన్నపునేని శ్రీనివాస్, గంగారెడ్డి, పల్లికొండ రాజు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజయ్య, సతీష్, మదాసు రవి, రంజిత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను పాఠశాలలకు త్వరగా పంపండి

### టీజీపీఎ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట (ప్రజా మంటలు ) :** తెలంగాణ గురుకులాల పున ప్రారంభ సందర్భంగా ఈరోజు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 13 నుండి 25 వరకు గురుకులాలు దసరా సెలవులు ప్రకటించిన విషయం తెలిసినదే రేపు అనగా 26వ తేదీన పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా తల్లిదండ్రులకు మనవి చేయునది ఏమిటంటే మన పిల్లలు మన గురుకులము లక్ష్యంగా జ్ఞాన సమాజం నిర్మించడానికి విద్య చాలా ప్రాముఖ్యమైనది విద్య లేనిది జ్ఞానం శూన్యం రానున్న రోజులలో విద్య లేకపోతే జీవితమనుగడ అనేది ఉండదు కాబట్టి విద్యని అభ్యసించాలంటే బడికి వెళ్లాలి. బడిలోనే జ్ఞానము, జీవనశైలి, వ్యక్తిగత నిర్మాణం అనేవి గురుకులాల్లోనే సాధ్యం, కాబట్టి తల్లిదండ్రులు అశ్రద్ధ చేయకుండా పాఠశాలలు తెరిచిన రోజే గురుకులానికి పంపాల్సిందిగా కోరుతున్నాం.

# ప్రజలంతా సంతోషంగా ఉండాలనేది మా సంకల్పం

### హమాలీ బస్తీలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

**సనత్ నగర్ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** స్వయం పాలనలో ప్రజలు అంతా సంతోషంగా ఉండాలని, అది తమ సంకల్పమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హమాలీ బస్తీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన పూజలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ప్రతిష్ఠించిన బొడ్రాయి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు అందరు సుఖ సంతోషాల తో జీవించాలనే ఉద్దేశంతో బొడ్రాయిని ప్రతిష్ఠించడం ఒక ఆచారంగా వస్తుందని తెలిపారు. హమాలీ బస్తీలోని ప్రజలు కూడా సంతోషంగా ఉండాలనే ఆలోచనతోనే బస్తీవాసుల కోరిక మేరకు నూతనంగా బొడ్రాయి ని ప్రతిష్ఠించినట్లు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్ఠ సందర్భంగా బస్తీ వాసులు తమ ఇంటి ఆడపడుచులు, బంధువులను ఆహ్వానించడంతో ఎంతో సందడిగా మారి బస్తీ మొత్తం పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. గురువారం బస్తీవాసులు నూతన బొడ్రాయి వద్ద బోనాలు సమర్పిస్తారని నిర్వహకులు తెలిపారు. ఇరుకైన ఇండ్లలో సరైన వసతులు లేక బస్తీవాసులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని చెప్పి నిధులు మంజూరు చేశారని, బస్తీవాసులలో కొందరు సుముఖంగా లేకపోవడం వలనే పనులు చేపట్టలేదని మంత్రి శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. బస్తీవాసులు ఈ విషయంలో ఏకాభిప్రాయం సాధించాలని అన్నారు. బస్తీవాసుల సౌకర్యార్థం బస్తీ దవాఖానా ను కూడా ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల సౌకర్యాలు, అవసరాలను తీర్చేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయికిరణ్, కార్పొరేటర్ లు హేమలత, సునీత, పద్మారావు నగర్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, బస్తీ అధ్యక్షులు సుభాష్, యాదగిరి, అంజయ్య, సత్యనారాయణ , హరిచారి, శ్యామ్ పాల్గొన్నారు.



# రూ. 8 లక్షల విలువైన బంగారు ఆభరణాల బ్యాగు

### ప్రయాణికురాలికి తిరిగి అప్పగించిన కండక్టర్ వాణి, డ్రైవర్ తిరుపతి

### నిజాయితీని అభినందించిన డిపో మేనేజర్

### ధన్యవాదాలు తెలిపిన ప్రయాణికురాలు

**జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** ఓ మహిళా ప్రయాణికురాలు రూ. 8 లక్షల విలువైన బంగారు ఆభరణాల బ్యాగును బస్సులోనే మరిచిపోయింది. ఆ బ్యాగును గమనించిన ఆర్టీసీ మహిళా కండక్టర్.. ప్రయాణికురాలికి తిరిగి అప్పగించింది. వివరాల్లోకి వెళ్తే.. నిన్న రాత్రి పెద్దపల్లి నుంచి జగిత్యాల వెళ్లే ఆర్టీసీ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు ప్రయాణించింది. జగిత్యాల రాగానే ఆమె తన బ్యాగ్‌ను బస్సులోనే మరిచి, దిగిపోయింది. బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మహిళా కండక్టర్ గమనించింది. ఆ బ్యాగులో ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా ప్రయాణికురాలికి సమాచారం చేరవేసింది. జగిత్యాల డిపో మేనేజర్ సమక్షంలో బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను బాధిత ప్రయాణికురాలికి అప్పగించారు. కండక్టర్ వాణి నిజాయితీని డిపో మేనేజర్ అభినందించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, ప్రయాణికుల పట్ల ఇది తమ నిబద్ధత అని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు భవానీ మాట్లాడుతూ.. తన నగలు దొరకక పోయి ఉంటే దసరా పండుగ కన్నీళ్ళతో గడిచేదని పేర్కొన్నారు. నిజాయితీగా తన బంగారు ఆభరణాలను అందించిన కండక్టర్ వాణికి, డ్రైవర్ తిరుపతికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# అధిష్టానం ఇప్పటికైనా ఆలోచించాలి



## వేరే పార్టీ నుంచి వచ్చిన బోగ శ్రావణికి టికెట్ ఇచ్చారు

## భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం

## చర్చించిన తర్వాతే అభ్యర్థికి బీ ఫాం అందించాలి

## పార్టీని కాపాడుకునేదుకు ఏ త్యాగానికైనా సిద్ధమే

## ముదుగంటి రవీందర్ రెడ్డి

**జగిత్యాల అక్టోబర్ 25 (ప్రజామంటలు):** స్థానిక దేవిశ్రీ గార్డెన్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పార్టీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముదుగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ ఆవిర్భావం నుంచి అనేక మంది కార్యకర్తలు ఎన్నో త్యాగాలు చేస్తే నేడు అధికారంలో పార్టీ ఉంది. 1980–90 మధ్యలో ఎబివిపి, అర్ఎస్ ఎస్ కార్యకర్తలు సిద్ధాంతం పరంగ నక్సలైట్ లను ఎదురోడ్డి పోరాటం చేశారు. జగిత్యాల గడ్డపై కూడా రామన్న, గోపన్నా, జితేందర్ రెడ్డి లు జాతీయ వాద సిద్ధాంతం కోసం భరతమాత ఒడిలో ప్రాణాలు అర్పించిన చరిత్రను మర్చిపోవద్దు. 12 ఏళ్లుగా జగిత్యాల నియోజకవర్గంలో అనేక పోరాటాలు చేసినం. స్థానిక సమస్యలపై పోరాటం చేసినం.. మున్సిపాలిటీలో జరిగిన అవినీతి పై చేసిన పోరాటంలో శ్రావణి రాజీనామా కు కారణం ఐయింది. అవినీతి ఆరోపణలు ఎదురుకున్న శ్రావణి నీ పార్టీలోకి చేర్చుకున్నారు. అయినా పార్టీ నిర్ణయం మేరకు మిన్నుకుండి పోయాం. పార్టీయే మా కుటుంబం.. మా కుటుంబం కూడా పార్టీ కోసం. అనేక త్యాగాలు చేసింది. పార్టీ మారే సమస్యే లేదు.. పార్టీలో ఉండే పోరాటం చేస్తాం. పార్టీ కోసం ఇన్నేళ్లుగా పనిచేసిన కార్యకర్తలను గౌరవించకుండా, తమను సంప్రదించకుండా టికెట్ కేటాయించారంటే ఇందులో ఎదో దురుద్దేశ్యం, కుట్ర దాగి ఉందని అనుమానం కలుగుతుంది. నా పని తీరును చూసి గతంలో నాకు టికెట్ ఇచ్చారు. ఈ సారి కూడా టికెట్ వస్తుందని ఆశించినం. కానీ నాయకులు, కార్యకర్తల మనోభావాలకు భిన్నంగా వేరే పార్టీనుంచి వచ్చిన శ్రావణికి టికెట్ ఇచ్చారు. టికెట్ వచ్చి మూడు రోజులైన శ్రావణి గానీ, వాళ్ళ కుటుంబం గానీ నన్ను సంప్రదించలేదు. నా దగ్గరికి వచ్చి సహకారం కోరలేదు. నాలుగున్నర ఏళ్లుగా కార్యకర్తలు క్షోభ అనుభవించారు. అవమానాలు ఎదురుకున్నారు. అయిన ఏ నాడు బయటకు చెప్పలేదు. మనసులో పెట్టుకొని కుమిలి కుమిలి పోయారు. నాకోసం అన్నిటికి ఓర్చుకొని మౌనంగా ఉన్న కార్యకర్తలకు సదా రుణపడి ఉంటా. ఎల్లవేళల అండగా ఉంటా. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కార్యకర్తల అభిప్రాయం కు కట్టుబడి వుండాలి. కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేకంగా పార్టీ నిర్ణయం తప్పని అధిష్టానం గుర్తేరుగాలి. కష్టపడి నిర్మాణం చేసుకున్న పార్టీని భూస్థాపితం చేసే కుట్ర చేద్దాం అనుకుంటే రవీందర్ రెడ్డి చేతకాని వ్యక్తి కాదు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకం కాదు. పార్టీ నిర్మాణం ను దెబ్బటిస్తే ఎంతకైనా తెగిస్తం. గతంలో మా అన్నా పార్టీకోసం ప్రాణత్యాగం చేశాడు. నేను కూడా ప్రస్తుతం పార్టీని కాపాడుకునేదుకు ఏ త్యాగానికైనా సిద్ధమే.. గత 12 ఏళ్లుగా పార్టీ పరిస్థితి అధిష్టానం దృష్టిలో ఉంచిన. ఫలితం రాలేదు.

### ఇంకా పార్టీకి నష్టం చేయాలనీ చుస్తే ఊరుకోబోము.

కార్యకర్తలకు చేతులెత్తి మొక్కుతున్నాం.. మీ ఓపికకు దండం పెడుతున్న... నన్ను క్షమించండి. మా అన్న, మా నాన్న చనిపోయినప్పుడు కన్నీరు పెట్టిన.. నేడు కార్యకర్తల అభిమానం, వాళ్ల ఓపిక చుస్తే కళ్ళలో నుంచి నీళు కారుతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించాల్సిన అవసరం ఉంది. చర్చించిన తర్వాతే అభ్యర్థికి బీ ఫాం అందించాలి. పార్టీని భ్రష్టు పట్టించాలని చుస్తే ఎంతటికైనా తెగిస్తాం. ఇక్కడ కేటాయించిన టికెట్ బిజెపి గెలవడం కోసం కాదు. ఓ నాయకున్ని గెలిపించడం కోసం అని పార్టీ అధిష్టానం గుర్తేరుగాలి.

### మోసపురిత కుట్రను త్వరలోనే బహిర్గతం చేస్తాం.

కార్యకర్తలు బిజెపి అభ్యర్థికి గాని, బీఅర్ఎస్, కాంగ్రెస్ ఇతర పార్టీలకు ఓటు వేయమని భావిస్తే స్వతంత్రంగా అయిన పోటీ చేసేందుకు సిద్ధం అవుతా. కార్యకర్తల అభిష్టం, పార్టీ నిర్మాణ రక్షణకై ఎంతటి త్యాగానికైనా సిద్ధమే అన్నారు. ఈ కార్యక్రమంలో సేపెల్లీ ,రవీందర్ లింగంపేట శ్రీనివాస్ , కౌన్సిలర్ గుర్రం రాము భగవంతు రావు, అంకర్, సుధాకర్, చంద్రశేఖర్ రావు, విద్యా ఠాకూర్, కిషోర్ సింగ్, నారాయణరెడ్డి, మల్లేశం, బడే శంకర్, ప్రమోద్, విజయ్, ప్రభాకర్, లక్ష్మారెడ్డి వెంకన్న, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, మహేందర్, భరత్, బిక్షపతి, అశోక్, రమేష్, రాజు, లక్ష్మిరాజం, ప్రభాకర్, రాజకుమార్, మారుతి, బిట్టు సునీల్, సతీష్, రాజశేఖర్, బాలాజీ, రమేష్, రాజు, సాయి, సత్తి , అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడు చిరంజీవి మణికంఠ - వైజయంతి ల నిశ్చితార్థం వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ కవిత, ఎంపీ వెంకటేష్ నేత, టీయస్ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

## ఉచితాలు వద్దు...
## వైద్యం, విద్య ఇస్తే చాలు...



**సికింద్రాబాద్ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** ప్రజలకు వాస్తవాని కి కావాల్సింది ఉచితాలు కాదని, నిజమైన పేదలకు విద్య, వైద్యం అందిస్తే చాలని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... రకరకాల పథకాలతో ఉచితంగా డబ్బులు ఇచ్చి, ప్రజలను సోమరి పోతులుగా మార్చడం ఇప్పటికైన రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలన్నారు. ఇష్టారాజ్యంగా ఉచితాలు ఇస్తూ పోతుంటే తెలంగాణ మరో శ్రీలంక లాగ తయారు కావడం ఖాయమన్నారు. ప్రజలు కూడ ఉచితాలు ఇచ్చే వారికి కాకుండా, వైద్యం, విద్య మాత్రమే అందించే వారిని వచ్చే ఎన్నికల్లో ఎన్నుకోవాలన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీ విజేతగా నిలిచిన సాయి కుమార్

**అభినందించిన బీఆర్ఎస్ ఇంచార్జీ తలసాని**




**సనత్ నగర్ అక్టోబర్ 25 (ప్రజామంటలు):** 3వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో రసూల్ పురా కు చెందిన మంచోల్ల సాయి కుమార్ తెలంగాణ రాష్ట్రం నుండి విజేతగా ప్రథమ స్థానం గెలిచి బంగారు పతకం సాధించారు. ఈ పోటీలు ఇటీవల హైదరాబాద్ లో జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జీ తలసాని సాయి కిరణ్ యాదవ్ విజేత సాయి కుమార్ ను అభినందించారు. మార్షల్ ఆర్ట్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పెంచుతున్న క్రీడాకారులను తాము ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని అన్నారు. త్వరలో మలేషియా లో జరుగనున్న అంతర్జాతీయ పోటీలలో పాల్గొని భారతదేశ ఖ్యాతిని పెంచేలా విజయం సాధించడానికి సిద్ధమవుతున్నామని సాయి కుమార్ తెలిపారు. తనను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు రాములు, శోభ, మాస్టర్ కలీమ్



**శ్రీ గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని పాత బీట్ బజార్లో శ్రీదేవీ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అమ్మవారికి పూజా కార్యక్రమం జరుపుకొని బుధవారం పురవీధుల గుండా నిమజ్జనానికి బయలుదేరిన అమ్మవారు.**

# వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్, కోహ్లీ దూకుడు

ప్రపంచ కప్ 2023లో చాలామంది ఆటగాళ్లు సత్తా చాటుతున్నారు. సెంచరీలతో బ్యాటర్లు.. వికెట్లతో బౌలర్లు.. ఫీల్డింగ్‌తో కొందరు తమ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు. అయితే, ఈ క్రమంలోనే %×జజ% ఆటగాళ్ల తాజా %ాణ×% ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. టాప్ బ్యాట్స్‌మెన్‌ల ర్యాంకింగ్ పాయింట్లలో విపరీతంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నంబర్-1 ర్యాంక్ సాధించేందుకు పోటీ ఆసక్తికరంగా మారింది. అంటే వన్డేల్లో బాబర్ అజామ్ ప్రస్థానం ముగిసేలా కనిపిస్తోంది. వాస్తవానికి, ప్రపంచ కప్ 2023లో బాబర్ అజామ్ బ్యాట్ ప్రత్యేక రంగులో కనిపించడం లేదు. అలాగే నంబర్-2లో ఉన్న శుభ్‌మన్ గిల్ బ్యాట్ కూడా సైలెంట్‌గా మారింది. అయితే వీరిద్దరి తర్వాత ఈ ప్రపంచకప్‌లో వేగంగా పరుగులు చేస్తున్న ఆరుగురు బ్యాట్స్‌మెన్‌లు ఉన్నారు. ఐసీసీ తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానానికి ఇప్పుడు ఎనిమిది మంది పోటీదారులు ఉండడానికి ఇదే కారణం. డి కాక్, క్లాసెన్ కూడా రేసులోకి వచ్చారు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో బాబర్ అజామ్ 829 రేటింగ్ పాయింట్లతో నంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. శుభ్‌మన్ గిల్ (823) బాబర్ కంటే కేవలం 6 పాయింట్లు వెనుకబడి ఉన్నాడు. వీరిద్దరికీ దక్షిణాఫ్రికా జోడీ నుంచి గట్టి సవాలు ఎదురవుతోంది. ఈ ప్రపంచకప్‌లో మూడు సెంచరీలు చేసిన క్వింటన్ డి కాక్ 769 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో, హెన్రిచ్ క్లాసెన్ (756) బ్యాక్ టు బ్యాక్ భారీ ఇన్నింగ్స్‌ల కారణంగా నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ వన్డే క్రికెట్ బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్‌లో ఐదో స్థానంలో డేవిడ్ వార్నర్, విరాట్ కోహ్లీ మధ్య టై నెలకొంది. ఇద్దరు బ్యాట్స్‌మెన్ ఖాతాల్లో 747 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. వన్డే ప్రపంచకప్‌లో వీరిద్దరూ మంచి పరుగులు చేస్తున్నారు . ఇదే వారి రేటింగ్ పాయింట్లు పెరగడానికి కారణం. ఇక్కడ ఐరిష్ బ్యాట్స్‌మెన్ హ్యారీ టెక్టర్ (729) ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. అదే సమయంలో ప్రపంచకప్‌లో తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడుతున్న రోహిత్ శర్మ (725) ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్నాడు. ఓవరాల్‌గా బ్యాట్స్‌మెన్‌ల రేటింగ్ పాయింట్లలో నంబర్-1 నుంచి నంబర్-8కి పెద్దగా తేడా లేదు.







## మరో సెంచరీ బాదిన వార్నర్

ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ 2023 ప్రపంచకప్‌లో వరుసగా రెండో సెంచరీ సాధించాడు. కంగారూ ఓపెనర్ నెదర్లాండ్స్‌పై రెండో సెంచరీ బాదేశాడు. వార్నర్ 92 బంతుల్లో సెంచరీ (104లి పరుగులు) పూర్తి చేశాడు. అంతకుముందు పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 14 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 163 ??పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పటి వరకు వార్నర్‌కు టోర్నీ బాగానే సాగింది. అయితే సెంచరీకి ముందు చివరి రెండు ఇన్నింగ్స్‌ల్లో 20 పరుగులలోపే పెవిలియన్ చేరాడు. టోర్నీలో భారత్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో వార్నర్ 41 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత, అతను దక్షిణాఫ్రికాపై 13 పరుగులు మరియు శ్రీలంకపై 11 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఆ తర్వాత పునరాగమనం చేస్తూ, అతను ఆస్ట్రేలియన్ ఓపెనర్ పాకిస్థాన్‌పై 131.45 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 163 పరుగులతో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు అతను నెదర్లాండ్స్‌పై కూడా సెంచరీ చేశాడు. ఈ సెంచరీలో వార్నర్‌కు లైఫ్ కూడా లభించింది. అంపైర్ మొదట అవుట్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ 23వ ఓవర్ చివరి బంతికి వార్నర్ క్యాచ్ అందుకోగా, క్యాచ్ తీసుకుంటున్న సమయంలో బంతి నేలకు తాకినట్లు తేలింది. దీంతో లైఫ్ దొరికింది. మ్యాచ్ గురించి మాట్లాడితే, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆస్ట్రేలియా వర్సెస్ నెదర్లాండ్స్ మధ్య ప్రపంచ కప్ 2023 24వ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ ద్వారా ఇరు జట్లు టోర్నీలో ఐదో మ్యాచ్‌ని ఆడుతున్నాయి. గత నాలుగు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా 2 విజయం సాధించగా, నెదర్లాండ్స్ 1 మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై ఆస్ట్రేలియా 62 పరుగుల తేడాతో విజయం సాధించింది. అదే సమయంలో శ్రీలంకతో జరిగిన చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఆస్ట్రేలియా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 4 పాయింట్లతో నెగెటివ్ -0.193 నెట్ రన్ రేట్‌తో నాలుగో స్థానంలో ఉంది. నెదర్లాండ్స్ 2 పాయింట్లతో నెగెటివ్ - 0.790 నెట్ రన్ రేట్‌తో ఏడో స్థానంలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈరోజు గెలిచిన జట్టు సెమీఫైనల్ వైపు అడుగులు వేస్తుంది. అయితే, నెదర్లాండ్స్‌కు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించే అవకాశాలు తక్కువ. ఇంకా అధికారికంగా ఏ టీమ్ ఎలిమినేట్ కాలేదు.

# మా ఆయన కంటే ఆయనతోనే మంచి కెమెస్ట్రీ



### దీపికా పదుకోనే

మా ఆయన రణవీర్‌తో కన్నా నాకు ఆ హీరోతోనే మంచి కెమెస్ట్రీ ఉందంటూ మరోసారి వార్తల్లోకెక్కింది దీపికా పదుకునే. ఇప్పటికే జవాన్, గెహరియాన్ వంటి సినిమాలలో అంగాంగ ప్రదర్శన, ముద్దు సీన్లతో నిత్యం వార్తల్లో ఉంటూ తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటున్న ఈ పొడుగుకాళ్ల సుందరి తన భర్త సమక్షంలోనే నోరు జారింది. దేశ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉన్న టీవీ షో కాఫీ విత్ కరణ్ సీజన్ 8 త్వరలో టెలికాస్ట్ కానుంది.

ఈక్రమంలో ఫస్ట్ ఎపిసోడ్‌కు బాలీవుడ్ స్టార్ కపుల్ రణవీర్ సింగ్, దీపికా పదుకునే గెస్టులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రోమోను మంగళవారం విడుదల చేయగా.. నెట్టింట ట్రెండింగ్‌లో ఉంది. ఇప్పటి వరకు 7 భాగాలుగా వచ్చిన ఈ కాఫీ విత్ కరణ్ కార్యక్రమాల్లో రణవీర్, దీపికా విడివిడిగా ఇతర నటులతో కలిసి పాల్గొన్నారు.. కానీ జంటగా పాల్గొనడం ఇదే ప్రథమం. ఈ ప్రోమోలో ఓ సందర్భంలో కరణ్ జోహర్ మీకు రణవీర్‌తో కాకుండా ఇండస్ట్రీలో ఎవరితో మంచి కెమిస్ట్రీ ఉందని బావిస్తున్నారని దీపికాను అడగగా.. హృతిక్‌తో మంచి బాండింగ్ ఉంటుందని అనుకుంటున్నానని, అతనితో స్క్రీన్‌పై మంచి కెమిస్ట్రీ వర్కౌటవుతుందని చెప్పడంతో రణవీర్ ఖంగు తిన్నాడు. అయితే షారుఖ్‌తో ఐదారు సినిమాలు, రణవీర్‌తో నాలుగు సినిమాలు చేసిన దీపిక వారిద్దరిని కాదని హృతిక్ పేరు చెప్పడంపై కారణం ఏమైై ఉంటుందా అని అభిమానులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా హృతిక్, దీపికా పదుకునేలు మొదటిసారిగా 'ఫైటర్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు త్వరలో రానున్నారు. దేశ వ్యాప్తంగా చాలా పాపులర్ అయిన ఈ కాఫీ విత్ కరణ్ ఆరు సీజన్లలోను కేవలం బాలీవుడ్ నటులతో మాత్రమే చేస్తూ సౌత్‌ను దూరం పెడుతూ వచ్చింది. రాజమౌళి బాహుబలి విజయానంతరం పరిస్థితులు మారడంతో అందరి దృష్టి తెలుగు ఇండస్ట్రీపై పడింది. ఈ క్రమంలో గత సీజన్‌లో ఎన్టీఆర్, రామ్‌చరణ్, రాజమౌళి, సమంతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈ ఆనందాన్ని ఎప్పటికీ మరిచిపోను

**కంగనా రనౌత్**



చెడుపై మంచి గెలిచిన ప్రతీకగా దసరా ఉత్సవాల్లో రావణ దహనం చేస్తుంటారు. ప్రతి సంవత్సరం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా ఈ తంతు జరుగుతుంటుంది. అయితే ఈ ఏడాది బాలీవుడ్ నటి కంగనా రనౌత్ ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. 50 ఏళ్ల చరిత్రలో ఓ మహిళ సెలబ్రిటీ ఈ కార్యక్రమానికి వెళ్లి రావణ దహనం చేయడం ఇదే మొదటిసారి. మంగళవారం సాయంత్రం ఈ రావణ దహనం జరగనుంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోదీ బిజీగా ఉన్నారు. తాజాగా మహిళా బిల్లును పార్లమెంట్ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ సారి రావణ్ దహన్ కార్యక్రమానికి రామ్‌లీల కమిటీ కంగనాను ఆహ్వానించింది. ఆమెతో పాటు మరికొందరు సెలబ్రిటీలు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ కంగనా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసింది. '50 ఏళ్ల నుంచి వేడుక జరుగుతుంది. కానీ, రావణ్ దహన్ వేడుకను ఓ మహిళ చేయడం ఇదే మొదటిసారి. ఆ అవకాశం నాకు లభించడం ఎంతో సంతోషంగా ఉంది' అని చెప్పారు. తాజాగా ఆమె నటించిన తేజస్ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. కంగనా రనౌత్ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి సర్వేశ్ మేవారా దర్శకత్వం వహించారు. 2016లో భారత వైమానిక దళం క్షేత్రస్థాయి పోరాటా విధానాల్లోకి మొట్టమొదటిసారిగా మహిళలకు ప్రవేశాన్ని కల్పించిన సంఘటన ఆధారంగా ఈ సినిమా రూపొందింది. రోనీ స్ర్కూవాలా ఈ చిత్రాన్ని నిర్మించారు.

## మరింత పకడ్బందీతో బ్రహ్మాస్త్ర2

'బ్రహ్మాస్త్ర పార్ట్1 శివ' సినిమాలో చేసిన తప్పులు పార్ట్2లో చేయమని మరింత పకడ్భందీ స్క్రిప్ట్‌తో , మంచి డైలాగ్స్‌తో మొదటి భాగానికి పదింతలు ఆసక్తికర సన్నివేశాలతో సినిమా ఉండబోతున్నదని హీరో రణబీర్ కపూర్ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో బ్రహ్మాస్త్ర సినిమా విషయాలను మీడియాతో పంచుకున్నారు. పార్ట్1 లో శివ, ఇషాల మధ్య ప్రేమ సన్నివేశాలు, సినిమా డైలాగ్స్ విషమంలో విమర్శలు వచ్చాయని, రాబోయే పార్ట్2లో అలాంటి తప్పులు జరుగకుండా చూసుకుంటామని అన్నారు. అయాన్ ముఖర్జీ ప్రస్తుతం హృతిక్, జూ.ఎన్టీఆర్‌లతో చేస్తున్న 'వార్2' సినిమా బిజీలో ఉన్నాడని, ఆ చిత్రం షూటింగ్ 2024లో ముగుస్తుందని.. అది పూర్తవగానే 2025లో బ్రహ్మాస్త్ర 2 షూటింగ్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే సినిమాకు ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, స్క్రిప్ట్ రెడీగా ఉందని చెప్పుకొచ్చారు. బాలీవుడ్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఐదు సంవత్సరాల పాటు షూటింగ్ చేసుకున్న చిత్రంగా బ్రహ్మాస్త్రకి పేరుంది. కరోనాకు రెండు సంవత్సరాల ముందు ప్రారంభమైన ఈ చిత్రం 2022 సెప్టెంబర్‌లో విడుదలై మంచి విజయం సాధించింది. ఇందులోని పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రణబీర్ కపూర్, అలియాభట్ హీరోహీరోయిన్లుగా వచ్చిన ఈ చిత్రంలో అమితాబచ్చన్, షారుఖ్‌ఖాన్, నాగార్జున వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషించారు. ముఖ్యంగా తెలుగు వెర్షన్‌ను అగ్ర దర్శకుడు రాజమౌళి సమర్పకుడిగా ఉంటూనే చిత్ర ప్రచార కార్యక్రమాలను తన భుజస్కందాలపై వేసుకుని మరి ప్రజల్లోకి చేరేలా చూశారు. ఈ సినిమాకు ప్రీతం అందించిన పాటలు కూడా తోడవడంతో ప్రజాదరణ పొందింది. పార్ట్ 2 ఎప్పుడొస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే పార్ట్ 1కే 5 సంవత్సరాలు తీసుకున్న దర్శకుడు పార్ట్ 2కు ఎన్ని సంవత్సరాలు తీసుకుంటాడో అని అభిమానులు నిరుత్సాహ పడుతున్నారు. సినిమాలో గ్రాఫిక్స్, తదితర సన్నివేశాలను కాఫీ కొట్టారనే టాక్ వచ్చినప్పటికీ.. రూ400 కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 432 కోట్లు రాబట్టింది.

# చిరు 156 కోసం 'విశ్వంభర' టైటిల్..?



మెగాస్టార్ చిరంజీవి దసరా సందర్భంగా తన 156వ చిత్రానికి కొబ్బరికాయ కొట్టారు. బింబిసార ఫేం వశిష్ట దర్శకత్వంలో ఈ సినిమాని యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఎం.ఎం.కీరవాణి సంగీతమందిస్తున్నారు. ఫాంటసీ అడ్వెంచర్ జోనర్ లో రూపొందనున్న ఈ చిత్రానికి ఓ ఆసక్తికరమైన టైటిల్‌ని పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. ప్రముఖ సాహితీవేత్త, కవి, రచయిత, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డా.సి.నారాయణరెడ్డి రచించిన పద్య కావ్యము 'విశ్వంభర'. ఈ గ్రంథానికి 1988 సంవత్సరంలో భారతదేశంలోని అత్యున్నతమైన జ్ఞానపీఠ పురస్కారం వరించింది. ఇప్పుడు మెగాస్టార్ 156 చిత్రానికి కూడా 'విశ్వంభర' అనే పేరుని పరిశీలిస్తున్నారని టాలీవుడ్‌లో టాక్ నడుస్తుంది. ఇక 'విశ్వంభర' అంటే.. భూమి, విశ్వమును పాలించువాడు, ఇంద్రుడు, విష్ణువు అనే అర్థాలు వున్నాయి. ఈ సినిమా కథ కూడా ముల్లోకాల నేపథ్యంలో వుంటుందని.. అందుకే ఈ టైటిల్ సరిగ్గా సరిపోతుందని యూనిట్ భావిస్తోందని తెలుస్తుంది. కాగా.. త్వరలోనే ఈ మూవీ టైటిల్‌పై అధికారిక ప్రకటన చేయనున్నారు మేకర్స్.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com